# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 2, జులై 2024 16 పేజీలు


## ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు




కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : పట్టణంలోని ముంపు ప్రాంతాల్లో వర్షాలతో వచ్చే వరద నీటి ద్వారా ప్రజలకు ఇబ్బందులు రాకుండా పకడ్బంది చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ అధికారులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.

2లో...

# ఇక ఓన్లీ బీఎన్ఎస్

- మూడు కొత్త న్యాయ చట్టాల అమలు
- బ్రిటీష్ వలస చట్టాలకు చెల్లుచీటి
- కనుమరుగు కానున్న ఐపీసీ, సీఆర్‌పీసీ - సెక్షన్లు, నిబంధనల లెక్కల్లో పెనుమార్పులు
- 90రోజుల్లో దర్యాప్తు..60 రోజుల్లో తీర్పు - న్యాయ చరిత్రలో కొత్త అధ్యాయం



2లో..

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త : భారత న్యాయ వ్యవస్థలో నూతన అధ్యయానికి తెరలేచింది. మనదేశంలో బ్రిటిష్ వలస పాలన నుంచి కొనసాగుతున్న చట్టాలు కనుమరుగుకానున్నాయి. కొత్త చట్టాలు సోమవారం నుంచి అమలులోకి వచ్చాయి. బ్రిటిష్ కాలం నాటి ఇండియన్ పినల్ కోడ్ (ఐపీసీ) ఇక మీదట భారతీయ న్యాయ సంహితగా(బీఎన్ఎస్), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్(సీఆర్‌పీసీ) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్)గా, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్..భారతీయ సాక్ష అధినియమ్(బీఎస్ఏ)గా మారాయి. ఈ మూడు కొత్త న్యాయ చట్టాల్లో పలు విప్లవాత్మక అంశాలను చేర్చారు. నేరాల దర్యాప్తు, శిక్షలు, కోర్టు కేసుల విచారణ, సాక్ష్యాల సేకరణ ఇలా ప్రతీ అంశంలో సంస్కరణలు స్పష్టంగా కనిపించేలా కొత్త చట్టాలు ఉన్నాయి. పోలీస్ కేసుల విచారణ విధానాల్లో ఆధునికతను వినియోగిస్తూ పారదర్శకతకు పెద్దపీట వేసేలా ఈ చట్టాలను రూపొందించారు.

# కార్యకర్తలు అధైర్య పడవద్దు



2లో...

## పార్టీ మారిన వాళ్లకు ప్రజలే బుద్ది చెబుతారు

## అవకాశవాద రాజకీయాలు చేయవద్దు

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : కార్యకర్తలు అధైర్య పడవద్దని పార్టీ మారిన వాళ్లకు ప్రజలు బుద్ది చెబుతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా పార్టీ ఆత్మీయ సమ్మేళనం సోమవారం పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ జగిత్యాల కార్యకర్తలను చూస్తే సంతోషంగా ఉందని, జగిత్యాలకు పట్టిన శని పోయిందన్నట్లుగా ధైర్యంగా కనిపిస్తున్నారన్నారు.

# రైస్‌మిల్లులో ఆకస్మిక తనిఖీలు



2లో...

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలోని సప్తగిరి రైస్ ఇండస్ట్రీస్‌లో కరీంనగర్, జగిత్యాల జిల్లాలకు చెందిన టాస్క్ ఫోర్స్, సివిల్ సప్లై అధికారులు సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.



2 లో..

# ఇక ఓన్లీ బీఎన్ఎస్

మొదటి పేజీ తరువాయి...

అలాగే కొత్త చట్టం ప్రకారం ఏదైన నేర దర్యాప్తు 90 రోజుల్లో పూర్తి కావాలి.. ఆలోపే చార్జిషీటు దాఖలు చేయాలి.. అప్పటి వరకు పూర్తికాకపోతే అనుమతితోనే మరో 90 రోజులు దర్యాప్తు కొనసాగించవచ్చు. కోర్టులో కేసులపై వాదనలు పూర్తయిన 30 రోజుల్లోగా కోర్టులు తీర్పులను వెలువరించాలి. పరిస్థితులు బట్టి మరో 30 రోజుల వరకు సమయాన్ని పొడిగించుకునే అవకాశం ఉంటుంది. గతంలో ఏళ్ల తరబడి కొనసాగిన కోర్టు విచారణలు ఇకపై కనిష్టంగా ఏడు రోజుల్లోనే తీర్పు ఇచ్చేందుకు కొత్త చట్టాలు అవకాశం కల్పిస్తున్నాయి.

**కఠిన చట్టాలు..** ఇండియన్ పినల్ కోడ్(ఐపీసీ) 163 ఏళ్ల కిందటిది దాని స్థానంలో తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్)లో కీలక మార్పులు తెచ్చారు. ఐపీసీలో 511 సెక్షన్లు ఉండగా, బీఎన్ఎస్‌లో 358 సెక్షన్లు మాత్రమే ఉన్నాయి. ఇందులో కొత్తగా 20 నేరాలను చేర్చారు. భిక్షాటన, మానవ అక్రమ రవాణాను కఠిన నేరంగా పేర్కొన్నారు. అలాగే పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి శారీరకంగా కలిశాక మోసం చేస్తే పదేళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధించనున్నారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాల జాబితాలో కిడ్నాప్, దోపిడీ, వాహనాల చోరీ, బలవంతంగా భూమి లాక్కోవడం, కాంట్రాక్ట్ హత్యలు, ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల సరఫరా, ఆయుధాల సరఫరా వంటివి పాల్పడితే కఠిన శిక్షించేందుకు చట్టాలు చేశారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమాధికారం, ఆర్థిక భద్రతకు ముప్పు కలిగించే చర్యలను తీవ్రవాద చర్యగా కొత్త చట్టంలో చేర్చారు. ఫోరెన్సిక్ విచారణ తప్పనిసరి.

# అరక కాడేడ్ల అద్దెతో జీవనోపాధి

**- మనిషి వెళ్తే ఎకరాకు రూ. 1500.... లేకుండా అయితే రూ. 1000**

**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:** వేములవాడ రూరల్ మండలంలో వానకాలం సీజన్ ప్రారంభం కావడంతో వ్యవసాయ పనులు మొదలయ్యాయి. దీంతో రైతులు భూమిని చదును చేసి ఇప్పటికే విత్తనాలు వేయగా మరికొందరు దుక్కులు దున్నుతూ విత్తడం కోసం సిద్ధం చేసుకునే పనుల్లో మునిగిపోయారు. పంటల సాగుతో యాంత్రీకరణ పెరిగిన కొన్ని చోట్ల సాంప్రదాయ పద్ధతిలో విత్తనాలను నాగలి గుంటుకతోనే విత్తుతున్నారు. దీంతో పశు పోషణ తగ్గిపోయి అరక కాడేడ్లకు గిరాకీ పెరిగింది. గ్రామాల్లో అరక ఎడ్లను అద్దెకు ఇస్తున్నారు.

**అద్దెకు కాడెడ్లు...** ప్రస్తుతం మార్కెట్ లో ఏ వస్తువైనా రెడిమేడ్ గా లభిస్తుంది. వ్యవసాయంలో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, యంత్రాలు కూడా మార్కెట్ లో లభిస్తున్నాయి. ఇప్పుడు అరకకు కోడేలు కూడా అద్దెకు లభిస్తున్నాయి. ఆధునిక యంత్రాల రాకతో గ్రామాల్లో పశు పోషణ తగ్గిపోయింది. గ్రామాల్లో ఎద్దుల పోషణకు అయ్యే ఖర్చు ప్రత్యేకంగా ఓ మనిషిని కేటాయించే పరిస్థితి లేక చాలా మంది రైతులు కాడెడ్లు ఎద్దులు కనిపిస్తున్నాయి. అయితే కొంత కాలంగా దుక్కులు దున్నడం, వ్యవసాయ భూములు చదును చేయడం మొదలైన పనులు అన్ని ట్రాక్టర్ల సహాయంతో చేస్తూ ముందుకు సాగుతున్నారు. అన్నదాతలు జిల్లాల్లో చాలా వరకు రైతులు ప్రధానంగా పత్తి పండిస్తారు. ఈ విత్తనాలను విత్తడం, వరసలు చేయడం, పంటల్లో కలుపు తీయడానికి గుంటుక కొడుతుంటారు. వీటి కోసం అరక ఎద్దుల అవసరం తప్పనిసరిగా మారింది. గ్రామాల్లో ప్రస్తుతం వందల సంఖ్యలో ట్రాక్టర్లు ఉంటే...... పదుల సంఖ్యలో మాత్రమే కాడెడ్లు ఉన్నాయి. ఎద్దుల పోషణ భారంగా మారింది. దీంతో చాలా మందికి కిరాయికి ఎద్దుల అరకను తీసుకోని వ్యవసాయం



కొనసాగిస్తున్నారు. దీంతో అరకను కాడెడ్లకు డిమాండ్ పెరిగింది. కొందరు ఎద్దులు ఉన్న కాడేడ్లకు డిమాండ్ పెరిగింది. కొందరు ఎద్దులు ఉన్న రైతులు వాటిని కిరాయికి ఇచ్చి వచ్చిన డబ్బుల ద్వారా వాటికి పోషణ ఖర్చులను వెల్లదీసుకుంటున్నారు.

**అరక కాడెడ్ల అద్దెతో జీవన ఉపాధి....** గ్రామాల్లో కొందరు రైతులు రెండు, మూడు జతల ఎడ్లు ఉన్న రైతులు వాటిని కిరాయికి ఇచ్చి జీవనం సాగిస్తున్నారు. మరి కొందరు తమకున్న కొద్దిపాటి వ్యవసాయాన్ని సాగు చేసుకుంటున్నారు. మిగతా రోజుల్లో చిన్న, సన్నకారు రైతులకి కిరాయికి ఇస్తూ వాటి పోషణ ఖర్చులు వెళ్లదీస్తున్నారు. తనకున్న మూడు ఎకరాల్లో పత్తిని సాగు చేసి గ్రామంలో అరక సామాగ్రి తో పాటు ఎడ్లు మనిషి కిరాయికి వెళ్తే రోజుకు సుమారు రూ. 2000 వరకు కిరాయి లభిస్తుందని సాయిలు అనే రైతు చెబుతున్నారు. మనిషి లేకుండా అయితే రూ. 1500 వరకు అద్దె చెల్లిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోను ఇదే పరిస్థితి నెలకొంది. వానాకాలం పత్తి, కంది, యాసంగిలో జొన్న పంటలను పండిస్తున్న రైతులు అద్దె కాడెడ్లు అరక సామాగ్రి కూలీలతో కాలం వెల్లదీస్తున్నారు. ఖర్చులు కూడా కలిసి వస్తున్నట్లు అన్నదాతలు చెబుతున్నారు. అటు అద్దెకు ఇచ్చే రైతులకు ఆదాయంతో పాటు పోషణ ఖర్చులు మిగులుతున్నాయంటున్నారు.

# కార్యకర్తలు అధైర్య పడవద్దు

మొదటి పేజీ తరువాయి...

కష్టాలు వచ్చినప్పుడే నాయకుల విలువ తెలుస్తుందని జగిత్యాలలో కార్యకర్తలందరికీ శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానన్నారు.కాంగ్రెస్‌పార్టీ సిగ్గు లేకుండా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతుందని ఈ ఆయారాం,గయారాం అనే విషబీజానికి శ్రీకారం చుట్టిందే ఇందిరాగాంధీ హయంలోని కాంగ్రెస్‌పార్టీ.2004లో మనతో పొత్తు పెట్టుకొని మన 26 మంది ఎమ్మెల్యేలలో 10 మంది ఎమ్మెల్యేలను కలుపుకునే పనిచేసింది.అయినా సరే 2014లో ఇదే కాంగ్రెస్‌తో కొట్లాడి కెసిఆర్ ఆధ్వర్యంలో మనం తెలంగాణ తెచ్చుకున్నామన్నారు.2015లో ఇప్పుడున్న సిఎం రేవంత్‌రెడ్డి మన ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేసింది మీరంతా చూశారన్నారు..తెలంగాణను నడిపియ్యలేక పోతున్నారని చెప్పేందుకు,ప్రభుత్వం స్థిరంగా లేదని సర్కార్‌ను పడగొట్టే ప్రయత్నం చేశారని ఆ పరిస్థితుల్లో రాజ్యాంగ బద్ధంగా మూడింట రెండు వంతుల మంది ఎమ్మెల్యేలు మన పార్టీలో చేరారని,రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా మనం వ్యవహరించలేదని అన్నారు.అప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లో చేరినప్పుడు ఇదే రేవంత్‌రెడ్డి వాళ్లను రాళ్లతో కొట్టి చంపాలన్నాడని గుర్తు చేశారు.రేవంత్‌రెడ్డి ఇప్పుడు చెప్పాలె?ఎవరిని రాళ్లతో కొట్టాలె?ఎవరు పిచ్చికుక్క? అని నిలదీశారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డిని కొట్టాలా?ఇక్కడి ఎమ్మెల్యే సంజయ్‌ను కొట్టాలా? రేవంత్‌రెడ్డి నీకు దమ్ముంటే నువ్వు మగాడివైతే నువ్వు తీసుకున్న ఆరుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామా చేపియ్.వాళ్లను మళ్లీ గెలిపించుకుంటే నువ్వు దమ్మునోడివి ఒక్క రేవంత్‌రెడ్డి మాత్రమే కాదు.రాహుల్ గాంధీ ఏమన్నాడో కూడా వినాలె ఒక పార్టీలో గెలిచి ఇంకో పార్టీలో చేరితే ఆటోమేటిక్‌గా సభ్యత్వం రద్దు అయ్యేలా చేస్తామని హైదరాబాద్‌లోనే చెప్పిండని అన్నారు.పాంచ్ న్యాయ్ పేరుతో ఇదే అంశాన్ని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో కూడా పెట్టిండని, కానీ ఇప్పుడు రాహుల్‌గాంధీ రేవంత్‌రెడ్డి చేస్తుందేమిటి ప్రజలు గుర్తించాలె అని అన్నారు.వాళ్ల పార్టీ నాయకుడు జీవన్‌రెడ్డి కూడా ఇదే అంశంపై సొంత పార్టీపై విమర్శలు చేశాడని, బిఆర్ఎస్ కార్యకర్తలు భయపడాల్సిన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,బిఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చింది.మూడోసారి మూడో వంతు సీట్లలో గెలిచిందని,14 సీట్లలో కొద్ది తేడాతో మాత్రమే ఓడిపోయిందని అన్నారు.ఇక పార్లమెంట్ ఎన్నికల్లో ఏం జరిగిందో మీకు తెలుసు? మోదీ కావాలా?అన్నట్లుగా ప్రచారం చేశారని, దీంతో ఐతే ఎన్డీయే,ఇండియా కూటమిలో లేని పార్టీలకు ఇబ్బంది జరిగింది. రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చిన



బిఆర్ఎస్‌ను బద్నాం చేశాడని అన్నారు.ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నాడు. ఓయూ విద్యార్థులు నిరసన మొదలుపెట్టారు.మోతీలాల్ అనే విద్యార్థి దీక్ష చేస్తుంటే పరామర్శించేందుకు వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్సీని తరిమికొట్టారని అన్నారు. ఈ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోదని అన్నారు.ప్రజలను ఎన్నో ఆశలు పెట్టే విధంగా హామీలు ఇవ్వడం కారణంగా మాత్రమే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిందని. డిసెంబర్ 9 రుణమాఫీ అన్నారు.ఏడు నెలలు అయ్యింది.టైమ్‌పాస్ చేస్తున్నారని అన్నారు. వృద్ధులకు 4 వేలు,రైతులకు రైతు భరోసా రూ.15 వేలు మహిళలకు రూ.2500 అంటూ నోటికొచ్చినట్లు హామీ ఇచ్చారు.ఒకటి కాదు రెండు కాదు 420 హామీలు ఇచ్చి రేవంత్‌రెడ్డి గద్దెనెక్కిండని. ఇచ్చిన హామీలను డైవర్ట్ చేసేందుకు ఎమ్మెల్యేలను ఎత్తుకుపోతుండు.ఆయన మీడియాలో ఏదేదో ఖనాలను రాయించుకుంటున్నాడు.కానీ బిఆర్ఎస్ మళ్లీ గెలవడం ఖాయం.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్‌కే ప్రజలు పట్టం కడతారని అన్నారు.మంత్రి కొప్పుల ఈశ్వర్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్‌రావు,జెడ్పి చైర్మన్ దావ వసంత,రాజేశం గౌడ్లు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు,మూడుసార్లు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఒకసారి ఓడిపోయి రెండు సార్లు ఎమ్మెల్యే గెలవడానికి అందరం ఎంతో కృషి చేశామని నేడు అతని స్వలాభం కోసం టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి పోవడం అతని నిజస్వరూపం బయటపడిందని మండిపడ్డారు.నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కార్యకర్తలు అధైర్య పడకుండా ముందుకెళ్లుతూ టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటూ వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడానికి శాయశక్తుల కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు ఒడుగంటి రమణారావు,జెడ్పి వైస్ చైర్మన్ హరిచంద్రరావు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట రైస్‌మిల్లుల్లో ఆకస్మిక తనిఖీలు

మొదటి పేజీ తరువాయి...

ఈ రైస్‌మిల్లుకు గడిచిన 2 సంవత్సరాలకు గాను 1200 లారీల సిఎంఆర్ వరి ధాన్యాన్ని తరలించగా, తనిఖీలలో 106 లారీల వరి ధాన్యం తక్కువగా వచ్చినట్లు టాస్క్ ఫోర్స్ అధికారి అనిల్ కుమార్, సివిల్ సప్లై డిఎం హతిరాం లు తెలిపారు. లోటు ఉన్న వరి ధాన్యం విలువ సుమారు 2 కోట్లకు వరకు ఉంటుందని, మిల్లు రన్నింగ్ లోనే ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మిల్లు యజమాని మరో రానున్న మూడు మాసాల్లో పూర్తిస్థాయిలో 106 లారీల వరి ధాన్యం ఏసికె లను చెల్లిస్తానని లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వడంతో అధికారులు అంగీకరించినట్లు తెలిపారు. ఈ దాడులలో జమ్మికుంట తహశీల్దార్ విజయ, జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి, సివిల్ సప్లై, టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు

మొదటి పేజీ తరువాయి



సోమవారం వర్షాకాలం నేపథ్యంలో శ్రీనగర్ కాలని, శాంతినగర్,పద్మనగర్, ముంపు ప్రాంతలను క్షేత్ర స్థాయిలో ఉదయం మున్సిపల్ కమిషనర్ లావణ్య, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు.పద్మనగర్, ఈటిపి,శ్రీనగర్ కాలని,శాంతినగర్, ప్రాంతాల మీదుగా మానేరు నీరు కలిసే స్థలాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ వర్షాలతో వచ్చే వరద ముంపుతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. పక్కా ప్రణాళికతో పనులు చేయాలని ఆదేశించారు. నాలాల్లో ఎలాంటి చెత్త లేకుండా చేసి వరద నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మున్సిపల్ డిఈ ప్రసాద్,ఏఈ స్వామి, టెక్నికల్ ఆఫీసర్ వెంకటేశ్, టిపి ఎస్ లు వినయ్ ,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## జాన్సన్ కోరా పాఠశాలల్లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నగరంలోని జాన్సన్ కోరా పాఠశాలలో సోమవారం నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా నగరంలోని ప్రముఖ వైద్యులు న్యూరోఫిజిషియన్ రమణారెడ్డి మంజుల దంపతులు, పిజీషియన్ తిరుపతి, రేడియాలజిస్ట్ రమణారెడ్డి, అనస్థీషియా శ్రీకాంత్ రెడ్డిలు తదితరులందరూ శ్రీ వెంకటేశ్వర కళాశాల తరపున పాఠశాలకి విచ్చేశారు. ఇందులో భాగంగా ఎస్‌విజెసి కళాశాల యాజమాన్యం చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు ప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం, హరికృష్ణ, వరగళ సంతోష్ రెడ్డి, లయన్స్ క్లబ్ బాలాజీ నగర్, శ్రీవిధి వారు వైద్యులని ఘనంగా సన్మానించారు. వైద్యదినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులు డాక్టర్స్ వేషధారణలో అలరించారు. డాక్టర్స్ సమాజంలో ఎలాంటి ముఖ్య పాత్ర పోషిస్తారో తెలిపే నాటికలు నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే హైదరాబాద్ నుంచి వచ్చే ప్రజా దర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను క్లియర్ చేయాలని సూచించారు. ప్రజావాణి, ప్రజా దర్బార్ దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టవద్దని పేర్కొన్నారు. ప్రజావాణికి మొత్తం 370 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 50, డిపిఒ కార్యాలయానికి 26, హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి 11, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ కార్యాలయానికి 16, మానకొండూర్ తహసిల్దార్ కార్యాలయానికి 18, కరీంనగర్ రూరల్ కార్యాలయానికి 14, వీణవంకలో 13, తిమ్మాపూర్ 11, కొత్తపెల్లి తహసిల్దార్ కార్యాలయానికి 10 దరఖాస్తులు వచ్చాయి. వీటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

**ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి...** ధరణి పెండింగ్ దరఖాస్తులను తహసిల్దార్లు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తహసిల్దార్ లాగిన్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో 100 శాతం పూర్తి చేయాలని, వీటిపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పేర్కొన్నారు. ఒక అప్లికేషన్ పెండింగ్‌లో ఉండవద్దని పేర్కొన్నారు.

**ఎంబీ రికార్డులు పూర్తి చేయండి...** అమ్మ ఆదర్శ పాఠశాలల పనులకు సంబంధించిన ఎంబి రికార్డులను ఇంజనీరింగ్ అధికారులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు దాదాపు పూర్తి అయ్యాయని తెలిపారు. వీటికి సంబంధించిన ఎంబి రికార్డులు వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. రికార్డులు పూర్తి చేస్తేనే బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు త్వరలో అందిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించిన మెజర్మెంట్లు పక్కగా తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పి.పవన్ కుమార్, కరీంనగర్, మానకొండూర్ ఆర్డీవోలు కే.మహేశ్వర్, రమేష్‌బాబు, కలెక్టరేట్ ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

# ఆందోళన బాటలో ఎఐటియుసి

**- 5న కలెక్టరేట్‌లు, 6న జిఎం ఆఫీసుల ఎదుట ధర్నా**
**- బొగ్గు బ్లాకులు సింగరేణికి దక్కేలా ప్రభుత్వాలపై ఒత్తిడి**
**- విలేకరుల సమావేశంలో ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

బొగ్గు బ్లాకుల వేలాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ వారం రోజుల పాటు ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 5న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలతోపాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని జిఎం కార్యాలయాల ఎదుట ధర్నా, రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు చెప్పారు. వేలానికి వ్యతిరేకంగాచేపట్టిన ఆందోళణ కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 2015లో బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎంఎండి చట్టానికి మద్ధతు తెలిపిన టిఆర్ఎస్ అనంతరం వ్యతిరేకించిందని అన్నారు. రాష్ట్రంలో లాభాలు ఆర్జించనున్న కోయగూడెం, సత్తుపల్లి రెండు బొగ్గు బ్లాకులను తమకు సంబంధించి వ్యక్తులకు కట్టబెట్టేందుకు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వేలాన్ని వ్యతిరేకించిందని సీతారామయ్య విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో వేలాన్ని వ్యతిరేకించినప్పటికీ



అధికారంలోకి వచ్చాక వేలం పాటలో డిప్యూటీ సిఎం పాల్గొనడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఖరిని తాము తప్పుబడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని వీడి నాలుగు బొగ్గుబ్లాకులు సింగరేణికి అప్పగించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని సీతారామయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాము ఆందోళనలను రాష్ట్ర వ్యాప్తంగా చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాష్, వైవి.రావు, మడ్డిఎల్లాగౌడ్, కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, ఆరెల్లి పోశం, రంగు శ్రీనివాస్, గండి ప్రసాద్, ఆకునూరి శంకరయ్య, సంపత్ రెడ్డి, వెంకట స్వామి, బండి మల్లేష్, ఉప్పులేటి తిరుపతి, కలవేణి రాజేష్, బండారి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, బుర్ర భాస్కర్, పడాల కనకనరాజు, తొడుపునూరి రమేష్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### ఉరివేసుకొని విద్యార్థిని ఆత్మహత్య యత్నం

*చందుర్తి, ప్రభాతవార్త.*



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీవాణి (14) సంవత్సరాల 9వ తరగతి విద్యార్థి సోమవారం సాయంత్రం ఇంట్లో దూలానికి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు యత్నించింది. శ్రీవాణి తండ్రి లచ్చయ్య రెండవ వివాహం చేసుకున్నాడు. మొదటి భార్య కుమారిడితో ఇంటి నిర్మాణ విషయంలో గత కొద్ది రోజుల నుంచి వివాదం జరుగుతుంది. ఈ వివాదం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. మొదటి భార్య కుమారుడు ఇంటి నిర్మాణం చేపడుతుండగా, అడ్డుకునేందుకు వెళ్లగా, ఇరువర్గాల మధ్య వివాదం జరగడంతో క్షణికావేశానికి గురైన శ్రీవాణి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. ఇది గమనించిన గ్రామస్తులు తలుపులు పగలగొట్టి శ్రీవాణిని కిందకు దింపి వైద్యం కోసం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ సందర్శించి, ఈ సంఘటనపై వివరాలు సేకరించారు.

# బొగ్గు బ్లాకుల వేలంపై రేపు రౌండ్ టేబుల్



**- హాజరు కానున్న హరగోపాల్, కోదండ రాం**

**- విలేకరుల సమావేశంలో హెచ్ఎంఎస్ అధ్యక్షుడు రియాజ్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్‌లను బహిరంగ వేలం వేయడం లాంటి చర్యలు విరమించుకోవాలని ఈ నెల 3వ తేదీ బుధవారం నాడు హైదరాబాద్ నగరంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు హెచ్ఎంఎస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ తెలిపారు. బొగ్గు బ్లాక్‌ల వేలంపై అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, ఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ ఆరోపించారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని హెచ్ఎంఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2015లో ఎంఎండిఆర్ చట్టానికి మద్ధతు పలికిన బిఆర్ఎస్ అనంతరం వ్యతిరేకించిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బొగ్గు గనుల వేలాన్ని వ్యతిరేకించినప్పటికీ అధికారంలోకి వచ్చాక డిప్యూటీ సిఎం వేలంలో పాల్గొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మొదటి నుంచి వేలంను వ్యతిరేకిస్తున్నామని, వేలానికి వ్యతిరేకంగా తాము పది రోజుల క్రితం ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్మికులలో ఉనికి కొల్పోతామనే ఉద్దేశంతో గెలిచిన కార్మిక సంఘాలు వేలానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చాయని ఎద్దేవ చేశారు. తాము చేపట్టిన ఉద్యమాన్ని నీరు గార్చేందుకు గెలిచిన సంఘాలు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. వేలానికి వ్యతిరేకంగా ఈనెల 3న హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి పౌర హక్కుల సంఘం జాతీయ నాయకులు హర గోపాల్, ఎక్స్ ఎమ్మెల్సీ రాములు నాయక్, టిఎస్‌యుఎస్ గౌరవ అధ్యక్షులు కోదండ రాం, ఐఎఫ్‌టియు జాతీయ నాయకులు బూర్గుల ప్రదీప్‌తోపాటు ఇతర నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందించి అమలు చేయనున్నట్లు తెలిపారు. కలిసి వచ్చే సంఘాలతో తాము వేలానికి వ్యతిరేకంగా పోరాటాలు చేపడుతామని తెలిపారు. సమావేశంలో ఐఎఫ్‌టియు నాయకులు నరేష్, రాజేందర్, శేఖర్, ఎఐఎఫ్‌టియు నాయకులు రాములు, పోచమల్లు, రాయమల్లు, టిఎన్‌టియుసి నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ, నిమ్మకాయల ఏడుకొండలు, నగునూరి రాజయ్య తదితరులున్నారు.

## ఘనంగా సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు

*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*



సాయిబాబా దేవాలయ 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయంలో సోమవారం ఉదయం నుంచి వేద పండితులు ఉప్పర మల్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, హోమం చేపట్టారు. సాయిబాబాకు పాల పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాల వితరణ చేపట్టారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, మంచిర్యాల సివిల్ సప్లై డిప్యూటీ కలెక్టర్ ఉమారాణి సాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే దినోత్సవ వేడుకలు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రి లో డాక్టర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్‌తో పాటు మరో ఐదుగురు డాక్టర్లను ఈ సందర్భంగా సన్మా నించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ పెద్దపల్లి అధ్యక్షులు లయన్ వేల్పుల రమేష్ మాట్లాడుతూ వైద్యులు కనిపించే దైవాలని, తల్లి జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని అన్నారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ అయిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా జిల్లాలోని డాక్టర్స్ సేవలను గుర్తించి సన్మానించడం అభినందనీయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కృపాదేవి, సుధాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సెక్రటరీ బోడకుంట రాంకిషన్, లయన్స్ సభ్యులు రేకులపల్లి శాశంక, బెల్లంకొండ జయపాల్ రెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ కావేటి రాజగోపాల్, డాక్టర్ రోహిత్, సాదుల వెంకటేశ్వర్లు, మహేందర్ రెడ్డి, ఎ.కుమారస్వామి తదితరులున్నారు.

## సొసైటీలతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి

*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*




ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని చిన్న కల్వల సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు అన్నారు. సోమవారం సింగిల్ విండో పాలక వర్గ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రస్తుతం అమలవుతున్న రైతు బంధుపై చేర్పులు, మార్పుల గురించి రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. సింగిల్ విండో ద్వారా రైతులకు సబ్సిడీలో పని ముట్లు, విత్తనాలు, ఎరువులు అందుతున్నాయని, రైతుల కొరకు సంఘం పాటు పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, అసిస్టెంట్ రిజిస్టర్ అశోక్ కుమార్, సిఈఓ రమేష్, పాలక వర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి

**- కలెక్టర్‌కు దొంగతుర్తి గ్రామస్తుల వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు దొంగతుర్తి గ్రామానికి చెందిన ప్రజలు సోమవారం జరిగిన ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ధర్మారం మండలం దొంగతుర్తి నుంచి పెద్దపల్లి-ధర్మారం, జగిత్యాల వరకు నాలుగు లైన్‌ల రోడ్డు వెళుతూ, గ్రామాన్ని రెండుగా విభజిస్తున్న దృష్ట్యా, గ్రామ ప్రజలు, బ్యాంక్ పని మీద వెళ్లే వృద్ధులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు, ఇతర అవసరాల కోసం వెళ్లే ప్రయాణికులు రోడ్డు దాటేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామం మధ్యలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భూపల్లి సుధాకర్, పాలకుర్తి అరవింద్, పాలకుర్తి అభిలాష్, అనిల్, హరీష్, మహదేవుని సాయి సుమన్, కరెంగుల ప్రవీణ్, మెరుగు విజయ్, సంతోష్ తదితరులున్నారు.



# ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవం

**కోరుట్ల, ప్రభాతవార్త**

ప్రపంచ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని పలువురు వైద్యులను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు. డాక్టర్ బిదన్ చంద్రరాయ్ జ్ఞాపకంగా జరుపుకునే నేషనల్ డాక్టర్‌డే సందర్భంగా లయన్స్ క్లబ్‌ఆఫ్ కోరుట్ల, కోటి నవదుర్గా ఆధ్వర్యంలో డాక్టర్ డే ఘనంగా నిర్వహించారు. అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అడ్వైజర్ కటుకం రాజేంద్రప్రసాద్, జిల్లా గవర్నర్ కటుకం సురేందర్, గోనె శ్రీహరి,



మల్లికార్జున్, ప్రసాద్, రాజశేఖర్, ప్రదీప్ ఆధ్వర్యంలో సివిల్ హాస్పిటల్ డాక్టర్లను సన్మానించారు. స్వేచ్ఛ సాహిత్య-సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ డాక్టర్స్ డే అభినందన సభ ఎకీన్‌పూర్ నిర్వహించారు. డాక్టర్స్ డే చార్టెడ్ అకౌంట్ పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ గ ంద్ర దిలీప్‌రావు, అనూప్‌రావు, స్వేతి అనూప్‌రావు, రేగొండ రాజేష్, ప్రియాంక, కటుకం జగదీశ్వర్, గ ంద్ర అన్వేష్, శృతి, పెంద్యాల రమేష్, జ్యోష్ణ, ముక్క ఇంద్రనీల్, గీత, లయన్స్ క్లబ్ కోరుట్ల, కోటి నవదుర్గా అధ్యక్షుడు కుందారపు మహేందర్, పోతని శ్రీలత, కార్యదర్శులు పసునూరి మనోజ్‌కుమార్, విజయశ్రీ, ఒడ్నాల నరేష్, ఆడెపు అనురాగ్-హర్షిత, పోస్టల్ డే సందర్భంగా పోస్ట్‌మెన్ బోగ



రాజేంద్రప్రసాద్, నారాయణ, గంగాధర్, శ్రీకాంత్‌లను శ్రీగద్దె నరేంద్ర, పోలాస గీతారాణి, కోశాధికారి కొమ్ముల జగపతిరెడ్డి, రీజియన్ చైర్మెన్ పోతని ప్రవీణ్‌కుమార్, జోన్ చైర్మెన్ ఆడెపు కమలమధులు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నాయకులు గుంటుక చంద్రప్రకాశ్, ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, చాప కిశోర్, ఉషాకిరణ్, సురేష్, వనపర్తి చంద్రమోహన్, రమ్య, క్రిష్ణ ప్రసాద్, మహేష్, జీవన్‌రెడ్డి, శ్రీనివాస్, నారాయణగౌడ్, వెంకట్రాములు, గుణాకర్‌రెడ్డి, నారాయణ్, చౌకి రమేష్, సత్యనారాయణ, విద్యాసాగర్, రాజశేఖర్, రాజేష్, అనీల్, శోభ, రమ్య, ప్రేమలత, వందన, లౌక్య, యెన్నమనేని మదన్‌మోహన్, రాసభూమయ్య, నారాయణ, గౌతం, భాస్కర్, లక్ష్మణ్, రమేష్, శశాంక్, వృతిక్, లక్‌పతిరెడ్డి, అర్జున్, రంజిత్ పాల్గొన్నారు.



# గట్టుదుద్దెనపల్లి సొసైటీలో రైతులకు అవగాహన సదస్సు

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గట్టుదుద్దెనపల్లి విశాల సహకార సంఘంలో రైతుభరోసా కార్యక్రమంపై రైతుల సలహాలు,సూచనలు తెలుసుకోవడానికి ప్రత్యేక సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ అనభేరి రాధాకిషన్‌రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురాబోతున్న రైతుభరోసా కార్యక్రమం గురించి రైతుల సలహాలు వారి విజ్ఞప్తులు ప్రభుత్వానికి అందించడం గురించి చాలమంతి రైతులు మాట్లాడుతూ వారియొక్క సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రత్యేక ఫార్మాట్లో సలహాలు రికార్డులు నమోదు చేయడం జరిగిందిన తెలిపారు. రైతుల సంతకాలు తీసుకొని ఈ సంతకాలు తగు నివేధిక ద్వారా ప్రభుత్వానికి అందిస్తామిని అధికారులు తెలిపారు. ఇంత సీలింగ్ పెట్టాలి రైతుభరోసాకి, కౌలుదారులకు ఎలా ఇవ్వాలి వ్యవసాయ ఇతర భూములు ఎలా వర్గీకరించాలని అని ప్రభుత్వం పరిశీలించిన పిమ్మట రైతుభరోసా కార్యక్రమంపై విధివిధానాలు రూపొందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ కరణ్‌కుమార్, సొసైటీ ఉపాధ్యాక్షుడు అనంతరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి వంశీకృష్ణారెడ్డి, సీఈవో రామయ్య, సంఘం డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.



# డీఎస్‌కు ఘన నివాళులు

**కోరుట్ల, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందాడు. స్థానిక జువ్వాడి భవన్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు డీఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తనవంతు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, మచ్చ కవిత, ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, మ్యాకల నర్సయ్య, ఎం.ఎ.నయీం, రంజిత్‌గుప్తా, వెంకట్, మహిపాల్‌రెడ్డి, అమరేందర్, రిజ్వాన్, భూమయ్య, సోగ్రాభీ, రుపాలత, అశోక్, లక్ష్మీనారాయణ, గంగారెడ్డి, కృష్ణప్రసాద్, విజయ్, ప్రసాద్, జబ్బార్, యాకుబ్, దివాకర్, అశోక్, శ్రీకాంత్, సోహైల్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



# రైతు భరోసా పథకంపై అభిప్రాయాల సేకరణ

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకపై రైతుల అభిప్రాయాల సేకరణ కొరకు, ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం పట్టణంలోని విలీన గ్రామమైన యెఖీన్‌పూర్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక సహకార సంఘాల డీసీఓ ఎం.సత్యనారాయణ హాజరై ఈ పథకం ద్వారా ఎంత భూమి ఉన్న వారికి ఇవ్వాలి, ఎకరానికి ఎంత ఇవ్వాలి అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ మంది రైతులు 10ఎకరాల లోపు వారికి ఇవ్వాలని, గుట్టలు, వెంచర్లు, సాగు చేయని భూములకు ఇవ్వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ ఎ.మల్లారెడ్డి, ఫాక్స్ చైర్మెన్ సింగిరెడ్డి నర్సారెడ్డి, డైరెక్టర్లు నర్సారెడ్డి, మోహన్‌రెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్, రాజం, సాగర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.






# "సఫాయి అప్నావో బిమారీ భగావో" కరపత్రాల ఆవిష్కరణ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

స్వచ్ఛ సర్వేక్షన్ -2024లో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆధ్వర్యంలో "సఫాయి అప్నావో బిమారీ భగావో" కార్యక్రమంలో భాగంగా ఐఈసీ



మెటిరియల్, పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమం జూలై 1నుండి ఆగష్టు 31వరకు కొనసాగుతుందని, పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్ల యందు పరిశుభ్రతపై దృష్టి సాధించడమే కాకుండా పట్టణ ప్రజలు తీసుకుంటున్న నీటి నాణ్యతపై కూడా శ్రద్ధను వహించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అకౌంటెంట్ శివకుమార్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వినతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చుకుంటున్నారని, అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఆెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెట్‌పల్లి లక్ష్మణ్ జిల్లా విద్యాధికారికి వినతి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు మేం తెలిపిన చోటే తీసుకోవాలని, వేరే చోట దొరకవని తల్లిదం డ్రులకు స్కూల్ యాజ మాన్యం తెలుపుతున్నారన్నారు. ఒక్కో పాఠశాలకు ఒక్కో బుక్ సెల్లర్ అనుబంధంగా ఉంటూ దోచుకుంటున్నారన్నారు. అట్టి పాఠశాలలను గుర్తించి వాటిపై శాఖపరమైన చర్యలకు పూనుకోవాలని వినతి చేసినట్లు తెలిపారు.

# పురాతన ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయవాది

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని అతిపురాతన ఆలయాన్ని హైకోర్టు న్యాయవాది, శ్రీవల్లభ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మెన్ చెరుకుపల్లి రాజేష్‌బాబు సందర్శించారు. ఆలయంలో గత రెండు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నటువంటి అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆకర్షితు లయ్యారు. ఆలయానికి వచ్చిన రాజేష్‌బాబును అర్చకులు పాలెపు రాజేశ్వర్‌శర్మ ఆశీర్వచనాలు ఇచ్చి ఆలయంలో పంచామృతాభిషేకాలు, కంకణధారణ, ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆరీ ్మ కార్గిల్ రాజేశ్వర్‌రెడ్డి, శ్రీరామేశ్వర అన్న ప్రసాద్ ట్రస్ట్ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేది లేదు

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :

రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేసే విషయంలో ప్రభుత్వం రాజీ పడేది లేదని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ లబ్దిదారులైన 19 మందికి రూ.22 లక్షల విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్బంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందని,ఇప్పటికే మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వినియోగదారులకు విద్యుత్ బిల్లులు మాఫీ చేస్తుందని అన్నారు.అలాగే ఆరోగ్యశ్రీ పథకం రూ.10 లక్షల వరకు పెంచిందని మిగిలిన హామీలను సైతం త్వరలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు.ఇల్లులేని నిరుపేదలకు ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందని త్వరలో ఇండ్ల నిర్మాణ కార్యక్రమం సైతం అమలవుతుందని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి సహాయనిధి కోసం ధరఖాస్తు చేసుకునేవారు వైద్యం పూర్తయిన 6 నెలలలోపు ధరఖాస్తు చేసుకోవాలని గత ప్రభుత్వంలో కొందరు సిఎం రిలీఫ్ ఫండ్ కోసం ధరఖాస్తు చేసుకోగా వాటిని ఆయా శాఖలకు పంపించకుండా మంత్రి పిఎలు తమ వద్దే పెట్టుకొని గడువు కాలం ముగిసిన తర్వాత ధరఖాస్తు పారాలను తిరిగి ధరఖాస్తుదారులకే ఇచ్చారని పేర్కొన్నారు.వారికి సైతం లబ్ది చేకూరేలా ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు వేముల రాజేష్,చిలుముల లక్ష్మణ్,జక్కు రవీంధర్,చీపిరిశెట్టి రాజేష్,కుంట సుధాకర్,సింహరాజు ప్రసాద్,సుముక్ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక టౌన్ హాల్ యందు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించగా జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్.లయన్ గుంటుక ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని కంటి చూపు మందగించిన వృద్దులకు ఉచితంగా ఆపరేషన్ నిర్వహించడం చాలా గొప్ప విషయమని అలాగే లయన్స్ క్లబ్ ద్వారా డయాబెటిక్ శిబిరాలు ఆరోగ్య శిబిరాలు నేత్ర శిబిరాలు ఇలా ఏర్పాటు చేయడం చాలా గర్వకారణమని తెలిపారు.ఈ శిబిరంలో 450 మంది రోగులు హాజరుకాగా డాక్టర్ వారిని పరీక్షించి 220 మంది కంటి శుక్లాలు ఆపరేషన్ అవసరముందని నిర్ధారించి వారిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న రేకుర్తి హాస్పిటల్‌కు మొదటి విడతగా 43 మందిని ఆపరేషన్‌కు ఉచిత రవాణా సౌకర్యంతో తీసుకెళ్లడం జరిగింది.మిగితా వారిని 5 ధఫాలుగా రేకుర్తి హాస్పిటల్‌కు పంపించి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని అలాగే ఈ సంవత్సరం వెయ్యి మందికి ఉచిత ఆపరేషన్లు నిర్వహించుటకు లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా ఐ బాల్స్ సేకరణ ద్వారా కళ్లులేని వారికి కళ్లు అందించుట గురించి క్లబ్ ఆధ్వర్యంలో భారీ ఫ్రీజర్‌ను అందుబాటులో ఉన్నదని,క్లబ్ అధ్యక్షులు లయన్ తాటిపాముల వినోద్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్,పాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ తాటిపాముల సురేష్‌కుమార్,ప్రదాన కార్యదర్శి వడ్లగుట్ల శంకర్,కోశాధికారి గుండేటి గంగాధర్,లయన్స్ క్లబ్ సభ్యులు దోపటి దేవదాస్,ద్యావనపల్లి అభిలాష్,ఆయిల్నేని వెంకటేశ్వరరావు,అనుమల్ల విలాస్,కట్ల శ్రీనివాస్,సామాల శ్రీహరి పాల్గొన్నారు.



## శ్రీసుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో 9వ బ్రహ్మోత్సవాలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జిల్లా కేంద్రం కరీంనగర్ రోడ్డులోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో 9వ బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా,వల్లి,దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయ అర్చకులు గోషం సురేష్‌శర్మ,ప్రముఖ పౌరాణిక వేద పండితులు సభాపతి బ్రహ్మశ్రీ తీగుళ్ల విషుశర్మ,వైదిక క్రతువు,కళ్యాణం జరిపించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై కళ్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మార కైలాసం,కముటాల శ్రీనివాస్,అర్వపెల్లి రాజేందర్, తవుటు రాంచంద్రం,మరియాల రాజన్న,మంత్రి శ్రీనివాస్,దాస మహేష్,సామ పవన్,కటుకం గంగాధర్,సూర రంజిత్,పెద్ది చిరంజీవి,కాసం మధు,కోట శ్రీనివాస్,దాతలు,మాతలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

ధర్మపురి,ప్రభాతవార్త :

డాక్టర్స్ డే సందర్బంగా స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి,ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా ధర్మపురి ప్రభుత్వాసుపత్రిలోని వైద్యులు శ్రీకాంత్ రాజు,కుమార్,అప్రిన్,వివేక్,ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుడు ఇందారపు రామకృష్ణలను సన్మానించారు.ఈ సందర్బంగా లయన్స్ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ ఎంతో కఠినమైన పరిస్థితుల్లో సైతం వైద్యులు తమ వైద్య సేవలు అందిస్తూ,ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు స్తంభంకాడి రమేష్,సిరుపతి రాజన్న, ఇందారపు రామకృష్ణ,జక్కు రవీంధర్,చుక్క భీమరాజు, వెంకటేశ్వ రావు,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితం

### జగిత్యాల డిపో మేనేజర్ సునీత

### జగిత్యాల డిపో కళాబృందంచే ప్రదర్శన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితమని,మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకోవాలని జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ జి.సునీత అన్నారు.కరీంనగర్ ఆర్టీసి రీజినల్ మేనేజర్ ఆదేశాల మేరకు,డిపో మేనేజర్ సునీత ఆధ్వర్యంలో లక్షే లక్ష్యం కార్యక్రమంపై ఆర్టీసి కళాబృందంచే ఆటపాటలతో డ్రైవర్,కండక్టర్లకు అవగాహన కల్పించారు.జగిత్యాల బస్టాండ్‌లో ప్రయాణికులను ఉద్దేశించి బస్సులో ప్రయాణం చేయుచున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై,మహాలక్ష్మి పథకం ఏర్పడిన నాటి నుండి బస్సులలో మహాలక్ష్మిలు ఎక్కువగా ప్రయాణం చేయుచున్న సందర్భాల్లో సెల్‌ఫోన్‌లు బ్యాగులు దొంగిలించబడడం లాంటి పరిస్థితులపైన ఆటపాటలతో ప్రయాణికులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డిపో ట్రాఫిక్ ఇంచార్జీ శ్రీనివాస్,కళాబృందం ఇంచార్జ్ కమల, సిబ్బంది పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## నూతన పోలీస్ చట్టాలు,సైబర్ నేరాలు,సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పోలీస్ చట్టాలు,సైబర్ నేరాలు సామాజిక అంశాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించే విధంగా పోలీస్ కళాబృందం మరింత చురుకుగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా పోలీస్



ప్రదాన కార్యాలయంలో పోలీస్ కళాబృందం సభ్యులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో టెక్నాలజీ పెరుగుదలతో పాటు సైబర్ నేరాల సంఖ్య కూడా పెరుగుతుందని ఈ సైబర్ నేరాలు నివారణ గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని అదే విధంగా పోలీస్ చట్టాలు,సిసి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత,మూడ నమ్మకాలు నివారణ,డయల్ 100 యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించే విధంగా చూడాలని కళబృంద సభ్యులకు సూచించారు.

## సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ 2025 ధరఖాస్తుకై ఈనెల మూడు వరకు అవకాశం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలోని డిగ్రీ పాసైన బిసి,ఎస్టీ,ఎస్సీ ఈబిసి అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ కోసం ఈనెల 3వ తేది లోపు ధరఖాస్తు చేసుకోవాలని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈనెల 18 తారీఖు నుండి వచ్చే సంవత్సరం 4 నెల 18వ తారీఖు వరకు కోచింగ్ తరగుతులు సాగుతాయని అన్నారు.ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించిన వారిని నేరుగా తీసుకొనబడుతారని సంబందిత పత్రాలతో 03.07.2024లోగా టిజిబిసి స్టడీ సర్కిల్ లక్ష్మినగర్ కాలనీ,సైదాబాద్,హైదారాబాద్ 500059 ధరఖాస్తుకు సమర్పించాలని సూచించారు.నెలకు బోజనం,వసతికి 5000,బుక్ ఫండ్‌కు 5000 ఒక్కసారి ఇవ్వబడును.ఈ శిక్షణ హైదరాబాద్‌లో ఉంటుంది.వివరాలకు 08782268686 ను సంప్రందించాలని సూచించారు.

## అక్షర పాఠశాల ఆధ్వర్యంలో వైద్య దినోత్సవ వేడుకలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర పాఠశాల ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.వైద్యులు దినోత్సవం సందర్బంగా మండల ప్రాథమిక వైద్యుల సంఘం అధ్యక్షులు కంది చంద్రశేఖర్‌రావు,కార్యదర్శి బొల్లె శేఖర్,ఇతర వైద్యులను సన్మానించారు.ఈ సందర్బంగా కరస్పాండెంట్ మారుతి మాట్లాడుతూ వైద్యో నరహరి అని కంటికి కనిపించే దేవుళ్లు వైద్యులు అని కొనియాడారు.

# ఎన్నాళ్లకి గుర్తింపు....

## కాంట్రాక్ట్ కార్మికుల్లో నూతన ఉత్సాహం



**పాలకుర్తి, ప్రభాత వార్త:**

కాంట్రాక్ట్ కార్మికులు నూతన ఉత్సాహం వచ్చింది. దాదాపు 50 సంవత్సరాల తర్వాత అధికారికంగా యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టింది. కంపెనీ నిబంధనల ప్రకారం కేవలం గుర్తింపు సంఘం కార్మికులకు మాత్రమే ఈ సన్మాన కార్యక్రమం ఆనవాయితీగా వస్తుంది. కాంట్రాక్ట్ కార్మికులకు ఈ అవకాశం ఇప్పటి వరకు దక్కలేదు. సోమవారం యజమాన్యం అధికారికంగా పదవీ విరమణ సన్మానాన్ని చేపట్టడం పట్ల కాంట్రాక్ట్ కార్మికుల్లో నూతన ఉత్సహం వచ్చి చేరింది. చాలా ఏళ్ళ తర్వాత తమకు తగిన గుర్తింపు వచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. యాజమాన్యానికి యూనియన్ కు వారు తమ కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నారు. పదవీ విరమణ పొంది ఇంటికెళ్ళే సమయంలో ఈ చివరి జ్ఞాపకాలు తమ శేష జీవితం మొత్తం ఉంటాయని వారు పేర్కొనడం గమన్వారం. ఇటీవల జరిగిన కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షులు కౌశిక్ హరి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా గుర్తింపు కార్మికులతో సమానంగా పదవి విరమణ సన్మానాన్ని నిర్వహిస్తామని చెప్పిన మాట ప్రస్తుతం నిజం కావడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ హెచ్ఆర్ఐఆర్ఏవిపి పార్ధసారధి పదవి విరమణ పొందుతున్న కార్మికులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి స్వీట్లు ప్యాకెట్లు అందజేయడం తాము మర్చిపోమని కార్మికులు పేర్కొంటున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో హెచ్ఆర్ డిప్యూటి మేనేజర్ కర్ణకంటి సదానంద డైరీ ఫార్మ్ అధికారి భరత్, యూనియన్ అధ్యక్షులు కౌశిక హరి, ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు హరి మాట్లాడుతూ... ఇది తమ మొదటి విజయం అని పేర్కొన్నారు.

## మహేశ్వర దేవాలయానికి రెండు లక్షల విలువ గల వెండి ఆభరణాల సమర్పణ

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో గల శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలోని ఉమా మహేశ్వరునికి సోమవారం అదే గ్రామానికి చెందిన స్వర్గీయ ఆవాల బుచ్చిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన ధర్మపత్ని శాంత, ఆమె కుమార్తెలు సప్త, శ్వేత, అల్లుండ్లు రమణ, వినోద్ లు రెండు లక్షల 9500 విలువ గల వెండి ఆభరణాన్ని పురోహితులు ఫణీంద్ర శర్మ మంత్రోచ్ఛారణలు నిర్వహించగా వారు బహుకరించారు. కాగా గ్రామ మాజీ సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ డే వేడుకలు

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**

డాక్టర్ డే ను పురస్కరించుకొని పట్టణంలోని ప్రముఖ వైద్యులను శాలువలతో ఘనంగా సన్మానించి వేడుకలను పలువురు ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి మండలంలోని ఆర్ఎంపీ, పీఎంపీ ఆసోసియేషన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ డే ను పురస్కరించుకొని పట్టణంలోని ఐఎంఏ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గంగాసాగర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆనంద్ బాబు దంపతులను, పట్టణ ప్రముఖ డాక్టర్‌లను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు గాజంగి రాజమల్లయ్య, ఆర్ఎంపీ, పీఎంపీ మండల అధ్యక్షుడు బండి శంకర్, ప్రధాన కార్యదర్శి జోగ నర్సయ్య, క్యాషియర్ కాషా గౌడ్, సత్యనారాయణ, నరసింహారెడ్డి, ఉపేంద్ర, మురళీ, రాజశేఖర్, సదానందం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ డేను పురస్కరించుకొని మెట్‌పల్లి పట్టణ ప్రముఖ వైద్యులు ఐఎంఏ ఆసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్‌ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మండల వైద్యాధికారిణి అజిత్‌రెడ్డి, పట్టణ వైద్యాధికారి డాక్టర్ వాణిరెడ్డిలను డాక్టర్ డే సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అల్లూరి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు, పట్టణ ప్రజలకు సేవలందిస్తున్న వైద్యులు దేవునితో సమానమని, ప్రతి సామాన్య పౌరునికి వైద్యులు అందుబాటులో ఉండి సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధనిరేకుల రమేష్‌యాదవ్, మండల వైద్య అధికారులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## పట్టణాన్ని సురక్షితంగా ఉంచాలని పెద్దమ్మ తల్లికి మొక్కుకున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:**

పట్టణాన్ని సురక్షితంగా ఉంచాలని పెద్దమ్మ తల్లికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోమవారం మొక్కుకున్నారు. పట్టణంలోని బంగారు పెద్దమ్మతల్లి ఆలయంలో కుంకుమ పూజల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ తల్లి 14వ వార్షికోత్సవం పురస్కరించుకొని బంగారు పెద్దమ్మతల్లి ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పట్టణంలో ప్రజలు సుఖ సంతోషాలతో సురక్షితంగా ఉండాలని మొక్కుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం వాడకట్టు సంఘం అధ్యక్షులు జక్కం బాబు, మఠం వాడ సంఘం అధ్యక్షులు యామా గణేష్, జక్కం రమేష్, పోచమ్మ వాడం సంఘం అధ్యక్షులు నేమూరి బాలకృష్ణ, జిట్టవేణి నర్సయ్య, మారంపల్లి రంజిత్, నేమూరి లక్ష్మయ్య, యామ రాజయ్య, ముదిరాజ్ సంఘం సభ్యులు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సోమవారం బసంత్ నగర్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. గత ఎన్నికలకు ముందే



ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయినప్పటికి కొన్ని చిన్న చితక పనులు జరుగుతున్నాయి. పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలని ఆయన ఫ్లై ఓవర్ నిర్మాణ బాధ్యతలను చూస్తున్న హెచ్ కెఆర్ యాజమాన్యాన్ని ఆదేశించారు. ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఘన్ముకుల మోడల్ స్కూల్ లో కామర్స్ ఉపాధ్యాయ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకోండి

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలంలోని ఘన్ముకుల మోడల్ స్కూల్ లో ఖాళీగా ఉన్న కామర్స్ ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ఎం.కాం, బిఎడ్ అర్హత కలిగిన వారిని గెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా తీసుకోబడుతుందని ప్రిన్సిపల్ ఏ. వేణుగోపాల్ రెడ్డి సోమవారం తెలిపారు. దీనికి ఆసక్తి కలిగిన వారు ఈనెల 4 వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## సీఐ నిరంజన్‌రెడ్డి సన్మానించిన పలువురు ప్రజాప్రతినిధులు

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**

పట్టణానికి కొత్తగా వచ్చిన మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డిని బీజేపీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇల్లెందుల కృష్ణామాచారి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గంప శ్రీనివాస్, అంబల్ల జగన్, కొండ్లెపు శ్రీనివాస్, తాడూరి రమణయ్యలు పాల్గొన్నారు. పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ నూతనంగా మెట్‌పల్లికి వచ్చిన సీఐ నిరంజన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య వర్ధంతి సభను విజయవంతం చేయాలి

## - వర్ధంతి కమిటీ చైర్మన్ జగ్గాని మల్లేశం యాదవ్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాడూరు చౌరస్తాలో తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి కరపత్రాన్ని సన్నాహక కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి కమిటీ చైర్మన్ జెగ్గాని మల్లేశం యాదవ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అమరత్వం పొంది 78 సంవత్సరాలు గడిచిందని అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో జులై 4వ తేదీన వర్ధంతి సభను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వర్ధంతి సభలో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దొడ్డి కొమురయ్య నైజాం సర్కారు, భూస్వాముల జమిందార్ల, దేశ్ ముఖ్ దొరల దోపిడీ, అణిచివేత, వెట్టి చాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ చైర్మన్ జెగ్గాని మల్లేశం యాదవ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, యాదవ సంఘం మండల అధ్యక్షుడు గోగు



మల్లేశం, కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వీరనేని మల్లేశం యాదవ్, యాదవ మండల ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, మండల గౌరవ అధ్యక్షుడు బండి దేవేందర యాదవ్, జిల్లా యాదవ సంఘం నాయకులు బొబ్బల మల్లేశం, తొట్ల రాములు, సిపిఐ జిల్లా నాయకులు నాగరాజు, నాయకులు అరకుటి మహేష్, ఎగుర్ల ప్రశాంత్, గోగు శ్రీనివాస్, మల్లేశం, నక్క సురేష్, కరుణాకర్, లచ్చయ్య, కొమురయ్య తదితరులున్నారు.

# అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మండల పరిషత్ నిధులు ఎంపిటిసి కోటాతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎంపిపి పడగల మానస, ఎంపిటిసి కోడి అంతయ్యలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతి గదుల నిర్మాణానికి నాలుగు లక్షల అరవై వేల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ నిధుల మంజూరికి సహకరించిన ఎమ్మెల్యే కెటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పడిగల రాజు, తాటికొండ చందు, ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులున్నారు.



# శుభోదయ పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సరస్వతి శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు డాక్టర్లుగా, పేషంట్స్‌గా వ్యవహరించారు. విద్యార్థులకు బ్లడ్, షుగర్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. డాక్టర్లు మనకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తారని పేర్కొన్నారు. డాక్టర్లను మరో దేవుడిగా భావించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, శ్రీలత, సరిత, సందీప్, పద్మశ్రీ, శిరీష, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఆరుద్ర కార్తిలో కానరాని ఆరుద్ర పురుగు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

గతంలో ఆరుద్ర కార్తిలో ఆరుద్ర పురుగులు పచ్చిక మైదానాలలో అనేకం కనిపించేవి. కానీ ప్రస్తుత ఆరుద్ర కార్తిలో ఆరుద్ర పురుగులు కంటికకి కనబడటం లేదు. గత కాలంలో వర్షాలు సమృద్ధిగా పడి ఈ కార్తిలో పంట చేనులు, పచ్చిక గడ్డి సమృద్ధిగా పెరిగేది. ఆరుద్ర పురుగులు కూడా అనేకం అగుపించేవి అని రైతులు అంటున్నారు. ఈ సంవత్సరం ఈ కార్తిలో ఇంత వరకు ఎక్కడా కూడా ఆరుద్ర పురుగులు అగుపించడం లేదని రైతులు అంటున్నారు. ఆరుద్ర పురుగులు చూడటానికి ఎంతో అందంగా కనబడుతాయి. వీటిని పిల్లలు చేతిలో తీసుకొని ఆడుకునే వారు గతంలో. ప్రస్తుతం ఈ పురుగు ఎలా ఉంటుంది అని బాలలు ప్రశ్నిస్తున్నారు.



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎంపిటిసి బైరినేని రాము

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమ స్యలను కలెక్టర్‌కు ఎంపిటిసి రాము వివ రించారు. గ్రామంలో ఉన్న సమ స్యలను పరిష్కరి స్తామని ఎంపిటిసికి కలెక్టర్ తెలిపారు.



# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన టెక్స్‌టైల్ పార్క్ పాలకవర్గ సభ్యులు

సిరిసిల్ల బ్యూరో, జూలై 01, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను టెక్స్‌టైల్స్ పార్క్ అసోసియేషన్ నూతన కమిటీ అద్యక్షులు అన్నల్‌దాస్ అనిల్ కుమార్ ఆద్వర్యంలో కలిసారు. ఇటీవల ఎన్నికైన నూతన పాలకవర్గం ఆది శ్రీనివాస్‌ను సోమవారం కలిసి ఘనంగా సన్మానించారు. అద్యక్షులు అన్నల్‌దాస్ అనిల్ కుమార్, ఉపాద్యక్షులు వేముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అంకారపు కిరణ్, కోశాదికారి యెల్లె లక్ష్మినారాయణ, సహాయ కార్యదర్శి కట్టెకోల శివశంకర్ కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పార్క్ అభివృద్ధి తదితర సమస్యలపై మాట్లాడారు.






# గాయపడ్డ బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన కెటిఆర్

సిరిసిల్ల బ్యూరో, జూలై 01, ప్రభాతవార్త :

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిఆర్ఎస్ నాయకున్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు పరామర్శించారు. సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిలర్ కల్లూరి లత భర్త నాయకుడు కల్లూరి మధును కెటిఆర్ సోమవారం కరీంనగర్ ఆసుపత్రిలో పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మధు ఆరోగ్య పరిస్థితిని కెటిఆర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్లూరి రాజు, అన్నారం శ్రీనివాస్, ఆకుల చిన్నా పాల్గొన్నారు.



# ఫ్యాక్స్ ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.



ఇల్లంతకుంట ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం చైర్మన్ రొడ్ల తిరుపతి రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయనైనదని పిఎసిఎస్ కార్యదర్శి రవీందర్ రెడ్డి తెలిపారు. సమావేశం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేయనైనదని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడు, సొసైటీ చైర్మన్ రొడ్ల తిరుపతి రెడ్డి, మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. వీరి ఆధ్వర్యంలో రైతు బంధుపై అవగాహన సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనైనదని, కావునా సహకార సంఘ పరిధిలోని రైతులు, సంఘ సభ్యులు సకాలంలో హాజరు కావాలని సంఘ కార్యదర్శి రవీందర్ రెడ్డి కోరారు.

# ఇల్లంతకుంట ఎస్ఐగా కదిరె శ్రీకాంత్ గౌడ్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.



ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా కదిరె శ్రీకాంత్ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను కామారెడ్డి జిల్లాలోని మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పని చేసి ఇల్లంతకుంటకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పని చేసిన లింగంపల్లి రాజు బదిలీపై సిద్ధిపేట జిల్లాలోని కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంట ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మండల ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా స్టేషన్ వచ్చిన ఫిర్యాదు చేయాలని, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, శాంతి భద్రతలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేగాకుండా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు.

# ఈ ఎమ్మెల్యే విక్రమార్కుడే

- కోర్టుకు వెళ్లి.. చెక్కుల పంపిణీ చేపట్టాడు..

అదిపత్యపోరును అందరు వదులుకోవాలి.. ప్రజల కోరిక



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో.. అందరికి ధర్మం.. న్యాయం, ఒకే రీతిలో, ఒకే సమయంలో అందరికి ఒకేలా వర్తిస్తుంది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజాస్వామ్య నిబంధనలు.. ప్రభుత్వాలు మారినప్పుడల్లా.. అధికారం ఇక్కడ తరచు మారుతూ ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు దరిచేరాలన్నప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎవరి చేతులమీదుగానైతేనేమి సకాలంలో ప్రజలకు చేరాలి.. ఇక్కడ అలా కాదు.. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే.. ఇక్కడున్న శాసనసభ్యుని స్పీడును తగ్గించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర మంత్రులు, మరికొంత మంది పెద్దలు అధికారులకు ఆధేశాలు ఇచ్చి, ఎమ్మెల్యే రువ్వడికి స్పీడు బ్రేకర్లు వేసారు. రాష్ట్ర మంత్రులు, జిల్లా అధికార పార్టీ నేతలు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిల మధ్య కొద్దిరోజులు బూడిద రాజకీయం నియోజకవర్గంలోని ఐదు మండలాలపై.. బూడిద చల్లి వదిలిపెట్టారు. ఎన్నికలు జరిగి 7మాసాలు అవుతున్న అర్హులైన పేదలకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులు, ఇతరత్ర సంక్షేమ ఫలాల చెక్కులు పంపిణీ చేయడం ఎక్కడిక్కడ నిలిచిపోయింది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే యువకుడు కావడం, ఆయన స్పీడుకు బ్రేకులు వెయ్యాలని అధికార పార్టీ నేతలు ఎక్కడిక్కడ అధేశాలు జారీ చేయడంతో, రెండోవ కంటికి తెలియకుండా హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించి, ప్రజాస్వామ్యంలో ప్రజల ఓట్ల ద్వారా రాజ్యాంగబద్దంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ఉన్నతాధికారుల సహాకారంతో ప్రజలకు అందజేసే అర్హతలో ఎమ్మెల్యే అర్హుడని, ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చెయ్యవచ్చని కోర్టు ఆధేశించడంతో, స్పీడు బ్రేకర్లకు కట్టలు తెగిపోయాయి. ఇది అంత బాగానే ఉంది. హుజురాబాద్ నియోజకవర్గంలో గతంలో ఉన్న మాజీ మంత్రి, ప్రస్తుత ఎంపి ఈటల రాజేందర్ ఎప్పుడు ఒక సామెతను సమావేశాల్లో వల్లిస్తూ ఉండేవాడు. “పొట్టోడి నెత్తి.. పొడుగోడు కొడితే.. పొడుగోడి నెత్తి పోచమ్మ కొడుతుంది” అని, ఆయన అనేక సందర్బాలలో అనేవాడు. అదే సామెతను ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కూడా పలు సందర్బాలలో ఈ సామెతను నెమరువేసాడు. ఈ నియోజకవర్గంలో నాటి నుండి నేటి వరకు ఎవరి నెత్తి.. ఎవరు కొడుతున్నారో.. ప్రజలు ఏకగ్రతతో పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కోర్టును ఆశ్రయించి అక్కడి నుండి ఆదేశాలు తెచ్చుకుని, ఆర్డివో, ఎమ్మార్వోల సహాకారంతో ప్రజలకు అందవల్సిన సంక్షేమ పథకాల చెక్కులను సోమవారం కమలాపూర్ మండల కేంద్రంలో 75మంది లబ్దిదారులకు స్వయంగా చెక్కులు కౌశిక్‌రెడ్డి పంపిణీ చేయడం నిజంగా ఆయన పట్టువిడువని విక్రమారు కుడే అనే చెప్పాలి.. తనను చెక్కులు పంచకుండా అధికార పార్టీ నాయకులు అడ్డుకోవడంపై హైకోర్టు ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిందని ఆయన అన్నారు. కొద్ది నెలల క్రితం జిల్లాకు చెందిన మంత్రి ఆర్డివో, ఎమ్మార్వో అధికారులతో ఎట్టి పరిస్థితుల్లోను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ జరగకుండా చూడాలని, అధికారులే పంపిణీ చేయాలని హుకుం జారీ చేయడంతో.. నియోజకవర్గంలో చెక్కుల పంపిణీకి బ్రేక్‌పడిందిం. హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిదిలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు ఇంక అందవల్సి ఉంది. అంతబాగానే ఉంది.. హుజురాబాద్ నియోజవర్గంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నేత కావడం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం ఈ నియోజకవర్గంలో ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఎవ్వరి చేతుల మీదుగా జరుగుతే.. ఎవరికి క్రేడిబులిటీ దక్కుతుందోనన్న డోలయామనంలో కాంగ్రెస్.. బిఆర్ఎస్ పార్టీల నాయకులు అధిపథ్యపోరులో తలమునకలు అవుతున్నారు. ఇక్కడ మాత్రం హుజురాబాద్‌లో ధర్మం.. న్యాయం అన్న కోవలోకి వస్తే.. అనాడు 2021 ఆక్టోబర్‌కు ముందు బిఆర్ఎస్ పార్టీ మంత్రిగా సర్వం తానై.. సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించిన ఈటల రాజేందర్ అనుకోకుండా జరిగిన రాజకీయ పరిణామాలలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం, బిజెపి పార్టీ ఎమ్మెల్యేగా 2021 ఆక్టోబర్‌లో బిజెపి ఎమ్మెల్యేగా గెలవడంతో, అప్పటి రాజకీయ పరిణామాలలో పాడి కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు చేపట్టి హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయాలు తలకిందులు కావడంతో అన్ని తానై.. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న ఈటల రాజేందర్‌ను ఎక్కడ సంక్షేమ కార్యక్రమాలలో ఆయనను ఆహ్వానించకుండా ఆయన ద్వారా ఎక్కడ చెక్కులు పంపిణీ జరగకుండా అన్ని తానై.. ఏకచక్రధిపత్యం కొనసాగించిన నాటి ఎమ్మెల్సీ.. నేటి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి అనాటి ఈటల పరిస్థితులే.. నేడు కౌశిక్‌రెడ్డికి ఎదురుకావడం.. ఇక్కడ ఎవరి నెత్తి.. ఎవరు కొట్టినట్లు..? అందుకే.. కాలం అన్ని తానై.. ఉత్పన్నమయ్యే సమస్యలకు కాలమే గురువై సమస్యలను పరిష్కరిస్తుందని ఓట్లేసిన ప్రజలు బాహటంగా అంటున్నారు. ఇదే విషయాన్ని నాలుగు మాసాలుగా నియోజకవర్గంలో ప్రజలు(ఓటర్లు) చెవులలో గూసగూసలాడుతున్నారు. ఎదిఏమైనప్పటికి ప్రభుత్వ పరంగా ప్రజలకు అందే సంక్షేమ ఫలాలు అధికార, ప్రతిపక్ష పార్టీల ఆదిపత్యపోరులో ఓట్లేసిన ప్రజలు సమిదలు కాకుండా సమయస్ఫూర్తితో ముందుకు అడుగులు వెయ్యాలని, అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులను నియోజకవర్గ ప్రజలు చేతులెత్తి వేడుకుంటున్నారు.

# సింగరేణి ఆర్జీ 1లో 103 శాతం బొగ్గు ఉత్పత్తి

- జిఎం చింతల శ్రీనివాస్ వెల్లడి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో జూన్ మాసంలో 3,58,900 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 3,70,418 టన్నులతో 103శాతం సాధించాలని జిఎం చింతల శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. అదేవిధంగా 2024-25 సంవత్సరానికి ఆర్జీ 1 ఏరియాకు 49,40,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఆదేశాల మేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా తిలక్ నగర్ డౌన్‌లోని సింగరేణి స్కూల్ పాత భవనాన్ని ఆధునీకరించి, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌ను త్వరలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఆర్జీ 1 ఏరియాలో ఇప్పటి వరకు 1693 మంది ఉద్యోగులు మెడికల్ఇన్‌వాలిడేషన్ కాగా, 1491 మందికకి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, 131 మంది 25లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకోవడం జరిగిందని, 14 మంది ఎంఎంసి ద్వారా నెలకు 26వేల చొప్పున తీసుకుంటున్నారని, ఇప్పటి వరకు ఆర్జీ 1 ఏరియాలో మొత్తం 1679 మందికి లబ్ధి చేకూరటం జరిగిందని తెలిపారు. సిపిఆర్ఎంఎస్ ద్వారా ఇప్పటి వరకు 5788 మందికి మెడికల్ కార్డులను పదవీ విరమణ పొందిన కార్మికులకు అందించడం జరిగిందని జిఎం తెలిపారు. వాటిలో 4821 మంది తమ కార్డులు రెన్యూవల్ చేసుకున్నారని, 967 మంది ఇంకా రెన్యూవల్ చేసుకోవాల్సి ఉందని తెలియజేస్తూ, ఈ ప్రకటనలో మరిన్ని విషయాలను ప్రస్తావించారు. సమష్టి కృషితో అందరూ కలిసి ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబందిత పిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఎఐఎస్ఎఫ్ నాయకుల వినతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలసాని లెనిన్, ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణకుంట్ల ప్రీతం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 7వేల కోట్లపైచిలుకు స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, తమ కోర్సు పూర్తి చేసిన కూడా వారిసర్టిఫికేట్లు కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదని, ఉన్నత చదువులు, ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, స్టాలిన్, ఆర్నకొండ సాయి ఆజాద్, మొలుగూరి సోను, కనుకుంట్ల సుమన్ తదితరులున్నారు.



# పట్టణ అభివృద్ధికి 120 కోట్ల వ్యయంతో పనులు





- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ గోదావరిఖని ప్రాంతంలోని వివిధ ప్రాంతాలలో అభివృద్ధి పనుల కోసం 120 కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టినట్లు రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ తెలిపారు. నగరానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు. సోమవారం రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, వివిధ విభాగాల అధికారులతో కలిసి 38వ డివిజన్ ఇందిరానగర్, సంజయ్ గాంధీ నగర్, శాంతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండం నగర అభివృద్ధి కొరకు రూ.100 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలవడం జరిగిందని, మరో 20 కోట్ల విలువైన పనులు వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. నగరంలో వసతుల కల్పనలో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్ తదితర పరిశ్రమలను భాగస్వామ్యులను చేసి, ఆయా సంస్థల సిఎస్ఆర్ నిధులతో కూడా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు. త్వరలో ఇంటి నిర్మాణం కోసం స్థలం ఉన్న పేద వారికి 5లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఇంటి యాజమానులు తమ ఇంట్లో చుట్టూ పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. యాజమానులు తమ ఖాళీ స్థలంలో పెరిగినపొదలు, తుప్పలు, పిచ్చి చెట్లను వెంటనే తొలగించాలని కోరారు. రోడ్డుకు అడ్డంగా పెరిగిన కొమ్మలు, చెట్ల తొలగింపు, రహాదారులు విశాలంగా ఉండేటట్లు చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో వరద నీరు ఇంట్లోకి రాకుండా కాలువలన్ని సాఫీగా ప్రవహించేలా పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ శానిటేషన్ అధికారులను ఆదేశించారు. పెద్ద కాలువను ఆర్ఎఫ్‌సిఎల్ సంస్థ నిర్మించాలని ఆదేశించారు. సంజయ్ గాంధీ నగర్ రైల్వే ట్రాక్ సమీపంలో అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, పార్కు ఏర్పాటు చేయాలని, ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులను ఆదేశించారు. ఆర్ఎఫ్‌సిఎల్, ఎన్టీపీసీఈ సంస్థల సహకారంతో ఇందిరా నగర్ చౌరస్తా నుంచి గౌతమీ నగర్ చౌరస్తా వరకు డివైడర్ నిర్మించి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దశల వారీగా అన్ని వీధుల్లోనూ రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. ఇందిరా నగర్ రోడ్డు మధ్యలో ఉన్న బోర్‌వెల్ తొలగించి పక్కకు మరోటి ఏర్పాటు చేయాలని అన్నారు. డివిజన్‌లో అవసరమైన చోట్ల కొత్త స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి, వీధి దీపాలు అమర్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జంగపల్లి సరోజన, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తాఫా, నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, ఇఇ రామన్, రామగుండం తహశీల్దార్ కుమారస్వామి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ కృపాభాయ్, ఆర్ఎఫ్‌సిఎల్ మెనేజర్ మయాంక్ ధావత్, ఎన్టీపీసీ అధికారి చంద్ర, ట్రాన్స్ కో ఎఇ జహంగీర్, మాజీ మేయర్‌జాలి రాజమణి, నాయకులు పాతపల్లి ఎల్లయ్య, దీటి బాలరాజు, విశ్వతేజ తదితరులున్నారు.

# అధికారులు అన్ని వివరాలతో సిద్ధంగా ఉండండి

**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మంగళవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ జిల్లా పర్యటన నేపథ్యంలో అన్ని వివరాలను అధికారులు అంతా సిద్ధం చేసి ఉంచాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) లక్ష్మి కిరణ్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అన్ని శాఖల అదికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కలెక్టరేట్లో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు అన్ని శాఖల అధికారులతో జాతీయ కమిషన్ సభ్యులు సమీక్ష నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు అధికారులు ఎస్సీ సంక్షేమం, పథకాల అమలు తీరు, లబ్ధిదారుల వివరాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలు సమగ్రంగా సేకరించి ఉండాలని సూచించారు. ఏ శాఖకు సంబంధించిన అధికారులు ఆ శాఖకు సంబంధించిన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని



సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పవన్ కుమార్, డిపిఓ రవీందర్, సీపీఓ కొమురయ్య, సోషల్ వెల్ఫేర్ ఇన్చార్జి డిడి హమీద్, ఎల్‌డిఎం ఆంజనేయులు, డీఈఓ జనార్ధన్ రావు, జిల్లా వైద్యాధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు





**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో సోమవారం స్ఫూర్తిదాయకంగా, అట్టహాసంగా అల్ఫోర్స్ డాక్టర్స్, ఛార్టెడ్ అకౌంటెంట్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో డాక్టర్లు, ఛార్టెడ్ అకౌంటెంట్ చాలా గొప్పగా వ్యవహరిస్తారని, వారు చేసే కృషి సమాజ అభివృద్ధిపై ప్రభావం చూపుతుందని అన్నారు. వారు చేస్తున్న కృషికి, దృడసంకల్పాన్ని పాఠశాలల్లో ఆత్మీయ సన్మాన వేడుకల్లో వివిధ విభాగాల వైద్యులకు నిర్వహించడం జరిగిందని, వారి వలన ఎన్నో జీవితాలు కాపాడబడ్డాయని చెప్పారు. అందుకే వారిని ఫ్రంటైన్ వారియర్స్ పిలువబడ్డారని చెప్పారు. అదేవిధంగా సీఎల పాత్ర చాలా విశిష్టమైందని, వారి వలన దేశపురోభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. వారి నియమాల వలన పలు ఆర్థిక సంస్కరణలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. ఏమైనప్పటికి సమాజంలో వారు చాలా కీలకంగా వ్యవహరిస్తూ అభురపరుస్తున్నారని తెలిపారు. డాక్టర్లు, సీఎల గొప్పదనాన్ని వర్ణిస్తు విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు, నాటికలు ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వివిధ విభాగాల వైద్యులు, సీఎలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమిత విద్యాసంస్థలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు





**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్, మంకమ్మతోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలల్లో ఘనంగా వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్‌కి చెందిన వైద్యులు కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆకుల విద్యాసాగర్, గైనకాలజీ డాక్టర్ రేఖాసాగర్, యూరాలజిస్ట్ ఎస్‌బీఆర్ చంద్రమూర్తి, గైనకాలజీ డాక్టర్ తులసీరెడ్డి, ఆయుర్వేదనిపుణులు డాక్టర్ అమర్నాద్ రెడ్డి, హోమియోపతి డాక్టర్ శ్రీనివాస్, సర్జికల్ ఆకాంలజిస్ట్ డాక్టర్ ప్రశాంత్, డెంటిస్ట్ డాక్టర్ సత్యనారాయణ, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సందీప్ రెడ్డి, డాక్టర్ శరత్ బంగారి పాల్గొని వారు అమూల్యమైన సలహాలను అందించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ.. వైద్యులు లేని సమాజం ఊహించలేమని వైద్యులను ప్రశంసించారు. వైద్యులను ప్రత్యేకంగా సన్మానించి, వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల డైరెక్టర్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రమణ, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రిన్సిపాల్ కవిత ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, సమత, నాజిష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థుల హౌస్‌ల ప్రారంభోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థుల హౌస్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమాలను పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణలో భాగంగా మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులను చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో గ్రూపులుగా విభజించారు. ఈ హౌస్‌ల ప్రారంభోత్సవ వేడుకలను అట్టహాసంగా పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన కవాతు, పిరమిడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ.. హౌస్‌లకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చి చిన్నారులలో ఆత్మ విశ్వాసాన్ని కల్పించి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, టీఎస్‌వి రమణ, వియుఎం ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కరీంనగర్ వార్త

## మాజీ మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలికిన చల్ల హరిశంకర్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సోమవారం జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ కార్యక్రమానికి వెళుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకి బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్ కరీంనగర్‌లో పూల మొక్క అందజేసి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కోఆప్షన్ మెంబర్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన విశ్వవిద్యాలయంలో వనమహోత్సవం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయంలో సోమవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 200 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.ఎన్.రావు హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ వ్యవహరించగా రిజిస్టర్ శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎం.వరప్రసాద్ విశిష్ట అతిథిగా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ.మనోహర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బీజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ డి.హరికాంత్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎన్వి శ్రీరంగప్రసాద్ పాల్గొని విద్యార్థులచేత మొక్కలు నాటించి, వాటిని పరిరక్షించే బాధ్యత అప్పగించి, మొక్కల యొక్క విశిష్టతను వాళ్లకు వివరించి ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని, వాటిని పరిరక్షించే బాధ్యత నిర్వర్తించి సమాజ శ్రేయస్సులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా అంతర్జాతీయ డాక్టర్ల దినోత్సవ సందర్భంగా డాక్టర్లు సమాజసేవలో తోడ్పడినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ బిఎన్‌రావుని రిజిస్టర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని కంచు తిరుపతి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో అధ్యాపకులు డాక్టర్ మనోజ్ కుమార్, బండ నరేష్, డాక్టర్ బి.పరుశరాములు, ఎం.కామ్, ఎంబీఏ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్లకు సన్మానం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఉదార నేత్ర వైద్యశాలలో సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ పీ.శ్వేత, డాక్టర్ స్వాతి, డాక్టర్ హరిక, డాక్టర్ మైమున మహవిష్, డాక్టర్ స్వాతిశ్రీలకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జి.సుజాత డీఎం, హెచ్ఓ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. సన్మనానికి ముందు హాస్పిటల్‌లోని పలు విభాగలను సందర్శించి ఆసుపత్రిలోని శుభ్రతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, కార్యదర్శి ప్రకాష్ హోల్ల, ట్రస్ట్ సభ్యులు డాక్టర్ టి.మురళీధర్ రావు, కోల అన్నారెడ్డి, క్లబ్ అధ్యక్షులు ముక్క శరత్‌కుమార్, కార్యదర్శి శివకంత్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఆర్థికంగా బలోపేతం కావడమే సహకార సంఘం లక్ష్యం

## పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



రైతులు ఆరుగాలం కష్టించి పండించే పంటలకు ముందస్తుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఆర్థికంగా ఋణాలు సకాలంలో అందజేసి, మేలైన విత్తనాలు, ఏరువులు సరఫరా చేసి, పండిన వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వ మద్దతు ధరలకు సకాలంలో కొనుగోలు చేసి, రైతన్నలు ఆర్థికంగా బలోపేతం కావడమే సహకార సంఘం లక్ష్యమని సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ అన్నారు. సోమవారం జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఆబాది జమ్మికుంటలోని రైతువేదికల ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, జిల్లా సహకార సంఘం బ్యాంకు అధికారులు మనోజ్‌కుమార్, శ్రీనివాస్‌లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ పొనగంటి సంపత్‌కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘం సంఘంలోని 5వేల మంది పైచిలుకు సభ్యులకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంటల ఋణాలు ఇవ్వడంలోను, తిరిగి రికవరీ చేయడంలోను సంఘం ముందు వరుసలో నిలిచిందని ఇది గర్వకారణమన్నారు. సంఘంలో రైతుల వాటాధనం భద్రంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ పరంగా సహకార సంఘంలో పంటల ఋణాలు తీసుకున్న రైతులకు రేపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాఫీ చేయబోయే 2లక్షల ఋణాలలో అత్యధికంగా సంఘంలోని రైతులకు మేలు జరుగుతుందని సంపత్‌కుమార్ వెల్లడించారు. రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను, సంఘంలోని రైతులకు ధీర్ఘకాలిక, స్వల్పకాలిక మరింత ఋణాలు ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని సంపత్‌కుమార్ తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ తాను గతంలో సంఘం అధ్యక్షునిగా పనిచేసిన కాలంలో సంఘంలోని రైతులు ఋణాలు తీసుకోవడంలోను, ఋణాలు చెల్లించడంలోను, ప్రతి సభ్యుడు బాధ్యతయుతంగా వ్యవహరించారని, అందుకే ఈ సహకారం జిల్లాలోనే మొదటి వరుసలో నిలిచిందన్నారు. రైతుల సంపూర్ణ సహకారంతోనే జమ్మికుంట సంఘం ఇంత కాలంగా దినాదిన అభివృద్ధి చెందుతూ వచ్చిందన్నారు. జమ్మికుంట సహకార సంఘం రైతులకు ఖరీఫ్, రబీ సీజన్‌లలో ప్రభుత్వ ధరలకు ఎరువులు సకాలంలో సరఫరా చేయడం, పండిన ధాన్యాన్ని ప్రత్యేక్షంగా రైతుల నుండి కొట్లాది రూపాయల ధాన్యం కొనుగోలు చేయడం జమ్మికుంట రైతులకు గర్వకారణమన్నారు. జిల్లా సహకార సంఘం అధికారులు

మనోజ్‌కుమార్, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘం జిల్లాలోని సహకార సంఘాలకు ఆదర్శమన్నారు. ఈ సహకార సంఘానికి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత ్వ పరంగా మరింత బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్‌కుమార్, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డిలు సంఘం అభివృద్ధికి చేస్తున్న కృషిని నాయకులు, అధికారులు అభినందించారు. ఈ సమావేశంలో సహకార సంఘం డైరెక్టర్లు, కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్‌లతో పాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# రైతులకు నవ ధాన్యాలు, పచ్చిరొట్ట ఎరువుల వాడకం పై అవగాహన

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి ఆధ్వర్యంలో గ్రామ రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శన చేసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త కంచం అనిల్ మాట్లాడుతూ.... వేసవిలో పెసర, బబ్బెర, మినుములు, మొక్కజొన్న, గోధుమలు, రాగులు, సజ్జలు, జొన్నలు, శనిగలు, పిల్లి పెసర, పెసర, జీలుగు మొదలైన నవధాన్య, పచ్చిరొట్ట ఎరువులు దుక్కిలో చల్లుకోని రెండు, మూడు నీటి తడులు ఇచ్చి 45 రోజుల వయసులో పూత దశలో వాటిని భూమిలో కలియదున్నాలని తెలిపారు. భూమిలో సూక్ష్మ పోషకాల లోపం తగ్గి రైతులు ఏ పంటలు వేసుకున్న వాటిలో పోష లోపాలు లేకుండా ఉంటాయని అన్నారు. పప్పు జాతి పంటల వేర్లలోని బొడిపెలు వల్ల నత్రజని స్థిరీకరణ జరుగునని, దీని వల్ల రైతులు నత్రజని వాడకం తగ్గి పెట్టుబడి కూడా తగ్గించుకోవచ్చునని అన్నారు. నవధాన్య లేదా పచ్చిరొట్ట ఎరువులను భూమిలో కలియ దున్నడం వల్ల భూసారం పెరిగి, సూక్ష్మజీవులు అభివృద్ధి జరిగి, తేమ కలిగి ఉండునని, అలాగే ఏ పంట వేసుకున్న అధిక దిగుబడులు వస్తాయని, దీని వల్ల రైతులు ఎరువులను తగ్గించుకోవచ్చునని అన్నారు. అధిక పురుగు మందులు వాడడం వల్ల రైతులకు పెట్టుబడి పెరిగి పర్యావరణ కలుషతం కూడా ఎక్కువ అవుతుంది. అలాగే పంటకాలం అయిన తర్వాత పత్తిని తీసేసి పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. ఎండాకాలంలో లోతు దుక్కులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది కంచం అనిల్, వంగ రఘు, రాజేందర్, శ్రీనివాస్, మోహన్, లత, మౌనిక, సౌజన్య, పంగిడిపల్లి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పేదలకు సేవ ఆయన ఆకాంక్ష

## శంకర్ విజన్ ఐ హస్పటల్ లో పేదలకు ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*









ఉన్నత హోదాలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న క్షేత్రస్థాయిలో ఉన్న మూలాలను మరిచిపోరు కొందరు.... పదేళ్ళుగా పేదల సేవలో తరలిస్తున్నారు ఆ అధికారి.... పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ కు చెందిన పరికిపండ్ల నరహరి 2001 లో ఐఏఎస్ గా ఎంపికై ప్రస్తుతం మధ్యప్రదేశ్ లో ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2013లో ఆలయ ఫౌండేషన్ అనే సేవ సంస్థను స్థాపించి సేవా కార్యక్రమాలు చేయడానికి వాలంటీర్లను నియమించుకున్నారు. గ్రామాల్లో ఆయన అందిస్తున్న సేవలు ఎంతో మంది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. స్వగ్రామం బసంత్ నగర్ లో ఆయన తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ పేరు మీద ఆయన స్మారకార్థం గత సంవత్సరం తేది: 10.04.2023 న శంకర్ విజన్ ఐ హస్పటల్ భవనాన్ని నిర్మించి ప్రారంభోత్సవం చేసి పేద ప్రజలకు ఉచిత కంటి చికిత్స సేవలు ప్రారంభించారు. శంకర్ విజన్ ఐ హస్పటల్ ప్రారంభించి ఇటీవలే ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. సంవత్సర కాలంలో ఎనిమిది వందల ఆపరేషన్లు, ఆరువేల ఓపి చూడడం విశేషం. కంటి ఆపరేషన్ అవసరమనుకున్న వారికి ఏసి వాహనాన్ని ఏర్పాటు చేసి ఆపరేషన్లు చేయించి మళ్ళీ ఇంటి వద్దకు చేర్చుతుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఉచితంగా మందులు అందజేస్తున్నారు. అంతేకా కుండా దివ్యాంగులకు జైపూర్ నుండి కృత్రిమ అవ య వాలు, కాళ్ళు, చేతులు తెప్పించి అమర్చి ఒకరి జీవితాల్లో వెలుగులు నింపుతు న్నారు. ఉచితంగా ట్రై సైకిళ్ళను అందించడం లాంటి సేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. పరికిపండ్ల రామ్ శంకర్ ఐ విజన్ సెంటర్ సీఈవో గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతం నుండి కో ఆర్డినేటర్ గాదే గుణసాగర్ కొనసాగుతున్నారు. చికిత్స అవసరం ఉన్న బాధితులు కో ఆర్డినేటర్లను సంప్రదించి ఆలయ ఫౌండేషన్, శంకర్ ఐ విజన్ ఐ హస్పటల్ సేవలను ఉచితంగా వినియోగించుకుంటున్నారు.

# హుజూరాబాద్ వార్త

# అనారోగ్యానికి గుర్రైనా వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*



బోయినిపల్లి మండలం కోదురుపాక కు చెందిన అబ్దుల్ బాసిద్ గత కొన్నేళ్ళ క్రితం నోలోజిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ గా పనిచేశాడు. కూస రవీందర్ తో పాటు పలువురు అదే పాఠశాలలో బాసిద్ పని చేసిన కాలంలో విద్యను అభ్యసించారు. కాగా ఇటీవల బాసిద్ అనారోగ్యం బారిన పడి రెండు కిడ్నీలు చెడిపోవడంతో విషయం తెలుసుకున్న కూస రవీందర్, మరి కొంత మందికి సమాచారం అందించగా అందరూ కలిసి కొంత డబ్బులు ఆర్థిక సహాయం చేయగా కొత్తపల్లి మండలం మల్కాపూర్ లోని బాసిద్ నివసిస్తున్న ఇంటికి వెళ్ళి 33వేల ఆర్థిక సహాయాన్ని కూస రవీందర్ తో పాటు మరి కొంత మంది అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వ పరంగా ఆదుకునేలా చూస్తానని కూస రవీందర్ తెలిపారు. అలాగే ఎవరైనా దాతలు ఉన్న బాసీద్ ను ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట అనుముల హరికృష్ణ, చెంచు నాగరాజు, ఎర్ర మల్లారెడ్డి, నాగిరెడ్డి ముత్తయ్య, ఒరిడి మహేందర్ తో పాటు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి లక్ష డబ్బై వేల చెక్కు అందజేత

*కమలాపూర్, ప్రభాత వార్త:*



కమలాపూర్ మండలానికి చెందిన ఫోటోగ్రాఫర్ పత్తిపాక శ్రీధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం తలపెట్టిన కుటుంబ భరోసా స్కీమ్ ద్వారా 1 లక్ష 70వేల రూపాయల చెక్కును ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ క్యాషియర్ అను సత్యం కమలాపూర్ మండల అధ్యక్షులు విడపు ప్రతాప్ మృతుని కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటి సభ్యులు దయాకర్, కనుకుంట్ల సతీష్, కమలాపూర్ ఫోటోగ్రాఫర్స్ సిందె ఆనంద రావు, దాసరి రమేష్, కొలిపాక రాజేందర్, నర్సింగాపూర్, కర్ణాకర్, జమ్మికుంట మండల ఫోటోగ్రాఫర్స్, నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ దివ్య శ్రీ కి ఘనంగా సన్మానం

*వేములవాడ రూరల్, ప్రభాత వార్త:*



వేములవాడ రూరల్ హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దివ్య శ్రీ కి సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలుక ప్రభాకర్, చెన్నాడి జగన్ రెడ్డి, పసుల లక్ష్మీరాజం, ఆశ వర్కర్ గౌతమి లు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**- చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు**

**- బాల కార్మికులు కనిపిస్తే 1098, 100కు సమాచారం ఇవ్వండి**

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలోని మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి, పెద్దపల్లి, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో జులై 01 నుంచి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్‌లో పోలీసు అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్‌మెంట్, ఎడ్యూకేషన్ డిపార్ట్‌మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్, హెల్త్ డిపార్ట్‌మెంట్, వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులు, పోలీసు శాఖ పరంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించి, టీంలు ఏర్పాటు చేసి, అందరి సమన్వయంతో విధులు నిర్వహించి రామగుండం కమిషనరేట్ పరిధిలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం జరుగుతుందని రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పని చేసి ముస్కాన్ 10 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. బాల కార్మికులు కనిపిస్తే 1098, 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా స్థానిక పోలీసులకు మంచిర్యాల సబ్ డివిజన్ ఇన్‌ఛార్జి ఎస్ఐ 9848815120, జైపూర్ సబ్ డివిజన్ ఇన్‌ఛార్జి ఎస్ఐ 9441122702, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఇన్‌ఛార్జి ఎస్ఐ 9490435081, పెద్దపల్లి సబ్ డివిజన్ ఇన్‌ఛార్జి ఎస్ఐ 8712656507, గోదావరిఖని సబ్ డివిజన్ ఇన్‌ఛార్జి ఎస్ః 985508894లకు ఫోన్ చేసి కూడా సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.




## పదవీ కాలం పూర్తయిన ప్రజల మధ్యలోనే ఉండాలి

**- ఎంపిటిసిల వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పదవీ కాలం పూర్తయిన నిరంతరం ప్రజల మధ్యలోనే ఉండి సేవలందించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ఎంపిటిసిల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే ఏదైనా అభివృద్ధి చేయవచ్చని, ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారి వెన్నంటే ఉంటే మరిచిపోరని, ఎల్లకాలం గుర్తు పెట్టుకుంటారని అన్నారు. ఐదు సంవత్సరాలు పదవీలో ఉండి గ్రామాల అభివృద్ధికి పాటు పడి సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభివృద్ధి చేశారని, రానున్న ఎన్నికలలో గ్రామాల్లో మంచి పేరు తెచ్చుకొని ప్రజాప్రతినిధులుగా మళ్లీ గెలవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపిపి బాలాజీ రావు, ఎంపిడిఓ దివ్య దర్శన్ రావుల ఆధ్వర్యంలో జడ్పిటిసి స్వరూప రాణిని, ఎంపిటిసిలను ఘనంగా సన్మానించారు.




## గనులపై నల్లబ్యాడ్జీలతో టిబిజికెఎస్ నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సంస్థను కాపాడుకుందాం... బొగ్గు బ్లాకుల వేలానికి వ్యతిరేకంగా పోరాడుదామంటూ టిబిజికెఎస్ ఇచ్చిన పిలుపుతో సోమవారం టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఆర్జీ 1 ఏరియాలో టిబిజికెఎస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జిఎం కార్యాలయంలో మినిస్టీరియల్ స్టాఫ్ ఉద్యోగులను ఉద్దేశించి టిబిజికెఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు సింగరేణిసంస్థను బొంద పెట్టడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని వెల్లడించారు. బొగ్గు గనులను వేలం వేయడం అంటేనే సింగరేణిలో ఉపాధి అవకాశాలను లేకుండా చేయటమని, సింగరేణి మేధావులుగా గుర్తించబడిన క్లరికల్ సోదరులు పెద్ద ఎత్తున భావాజాల ప్రచారానికి శ్రీకారం చుట్టాలని అన్నారు. జిడికె 1, 2, 2ఎ, 11, ఓసిపి 5, సివిల్, సెక్యూరిటీ ఏరియా వర్క్‌షాప్ జిఎం కార్యాలయంలో పని చేస్తున్న కార్మికులు వేలం పాటను వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రజల ఉపాధి కార్మికుల ఉద్యోగ భద్రత కోసం కదం తొక్కి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలోయూనియన్ కేంద్ర నాయకులు ఎల్.వెంకటేష్, పొలాడి శ్రీనివాస రావు, ప్రవీణ్, ఐ.సత్యనారాయణ, రాజేశం, దూట శేషగిరి, బొగ్గుల సాయి, ఉప్పులేటి తిరుపతి, దిడ్డి లక్ష్మణ్, గోపి, పల్లె సురేందర్, వాసర్ల జోసెఫ్, పులిపాక శంకర్, జనగామ మల్లేష్, రొడ్డ సంపత్, నూతి రాజ్‌కుమార్, కళాధర్ రెడ్డి, గడ్డి శ్రీనివాస్ తదితరులున్నారు.




## వశిష్ట పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వశిష్ట పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ -ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వశిష్ట పాఠవాల గుర్తింపు రద్దు చేసి, యాజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌కు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో గల వశిష్ట పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా కట్టినటువంటి భవనంలోకి ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషనల్ లేకుండా మార్చి, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని, పాఠశాల పేరు మీద కరెంట్ తీసుకోకుండా పక్క ఇంట్లో నుంచి దొంగ దారిలో విద్యుత్ లైన్ తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో, బుక్ స్టాల్స్‌లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టానుసారంగా ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని అక్రమంగా పాఠ్య పుస్తకాలు, డ్రెస్సులు, టై, బెల్ట్ సంబంధిత స్టేషనరీ లాంటివి అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ చాలా పెద్ద దంగా కొనసాగు తుందని, దీనిపై డిఇఒకు విన్నవించిన పట్టించుకోవడం లేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గద్దల సిద్ధార్థ, రోషన్, విష్ణు తదితరులున్నారు.



## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి కునారం రైల్వే గేట్‌కు సమీపంలో న్యూ ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న తెలంగాణ ఎక్స్‌ప్రెస్ కింద పడి ముత్తారం మండలానికి చెందిన ఆకుల మొగిలి (49) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న మొగిలి మానసికంగా బాధ పడుతూ మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని భార్య సమత ఫిర్యాదు చేసినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రామగుండం జి.తిరుపతి తెలిపారు. మృతునికి ఇద్దరు కొడుకులున్నారు.

# పెద్దపల్లి వార్త



**పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ**

## సర్వాయి పాపన్న విగ్రహానికి పూజ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని మొట్లపల్లి చౌరస్తా వద్ద సోమవారం సర్వాయి పాపన్న విగ్రహం కోసం భూమి పూజ జరిగింది. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్వాయి పాపన్న విగ్రహామునకు తానే స్వయంగా విరాళం ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులా మనోహర్‌రావు, గౌడ సంఘం నాయకులు గోపగోని శ్రీకాంత్, మూల తిరుపతిగౌడ్, గాజర్ల రాజకుమార్‌గౌడ్, బుర్ర చిరంజీవిగౌడ్, ఒల్లాల రవీందర్‌గౌడ్, నారాయణగౌడ్, పాల్గొన్నారు.



## ఎరువుల దుఖాణాన్ని తనిఖీ చేసిన ఏవో

ఎలిగేడు, ప్రభతవార్త :



ఎలిగేడు మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఎరువుల దుఖాణాన్ని సోమవారం ఎలిగేడు వ్యవసాయ అధికారి ఉమాపతి తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్కు తెరల పట్టుకుని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈపాస్ ద్వారానే చెల్లించాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంలోని ఇప్పలపల్లి గ్రామ శివారులో ఉన్న క్రీసెంట్ పాఠశాలలో స్వీపర్గా పనిచేస్తున్న తోండ్ల రమేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబానికి సోమవారం పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు డ్రైవర్లు కలిసి కుటుంబానికి 8400 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బైరి రాజు, వీరి కృష్ణ, జాఫర్ ఆలీలతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



# నవధాన్యాల పచ్చిరొట్ట ఎరువులపై రైతులకు అవగాహన

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండలంలోని చొప్పదండి, గుమ్లాపూర్ గ్రామాలలో రైతు క్షేత్రాలలో నవధాన్యాల పచ్చిరొట్ట ఎరువులపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు డబ్ల్యూడబ్ల్యూ ఎఫ్ నవక్రాంతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆద్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ అనే సీస్ ఆదారీత అంతర్జాతీయ ప్రభుత్వేతర సంస్థ ఆద్వర్యంలో నవక్రాంతి రైతు ఉత్పత్తి సాగు విధానంపై ఫైలెట్ ప్రాజెక్టు పియూ టెక్నికల్ అధికారి మాదవి పాల్గోని మాట్లాడారు. నెల సహజ స్వభావాన్ని కాపాడుకోవడం ఎలాగోరైతులకు వివరించారు. వేసవిలో రైతులు పెసర, శనగ, పిల్లిపెసర, జిలుగ, బబ్బెర, మినుములు, మొక్కజొన్న, గోదుమ, రాగులు, సజ్జలు ఇలా పచ్చిరొట్ట నవధాన్యాలను దుక్కిలో చల్లుకుని రెండు మూడు నీటితడులను పెట్టి 45 రోజుల వయసులో కూత దశలో పంటను భూమిలో కలియదున్నాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో పియూ మేనేజర్ నిఖిత, ఫీల్డ్ ఆఫీసర్ చంద్రలీలా, సాయికుమార్, రాజశేఖర్, రైతులు కునమల్ల చంద్రయ్య, విలాసాగరం అంజయ్య, పొరండ్ల మోహన్, బద్దనపెల్లి రాజు, లచ్చయ్య, కొమ్ము వెంకటి, ఇంద్రవ్వ, తదితరులు పాల్గొన్నారు.




## వైద్యులను సన్మానించిన ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ మండలశాఖ అద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు డాక్టర్స్ డే సందర్భంగా మండలశాఖ అద్యక్షులు బి. మల్లేశం ఆద్వర్యంలోవైద్యులను ఘనంగా సన్మానించారు. వైద్యులు డా. రాజేష్, డా. రమణారావు, డా. సమీనలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, కోశాధికారి నలుమాచు శ్రీదర్, వైద్యులు ఈ. శ్రీనివాస్, ఎస్. రామస్వామి, పి. కృష్ణ, పి. రాజయ్య, డి. మల్లేశం, బి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం


– రాష్ట్ర అధ్యక్షులు సంబోజి శేఖర్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** నగరంలోని మీనాక్షి సూపర్ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి వైద్య సేవలు ప్రశంసనీయమని తెలుగుబాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు సంబోజి శేఖర్ అన్నారు. ఈ మేరకు ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా తెలుగుబాషా పండిత సంక్షేమ సంఘం ఆద్వర్యంలో మీనాక్షి ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యులు డా. రవికుమార్, పవన్‌కుమార్, సుదీర్ పలువురు వైద్యులను ఘనంగా సన్మానించిఆయన మాట్లాడారు. ప్రాణం అన్నింటికన్నా చాలా విలువై నదని ప్రాణానికి డబ్బులతో వెల కట్టలేమని అలాంటి ప్రాణాలను నిలబెడుతున్న వైద్యులు మనకు కన్పించే దేవుళ్లని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరో రోగులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దిన ఘనత మీనాక్షి ఆసుపత్రి వైద్యులకు దక్కుతుందని అన్నారు. అందులో పనిచేసే సిబ్బంది కూడా సేవాబావంతో విధులను నిర్వరిస్తూ రోగులకు వారి సంపూర్ణ సహ కారాలను అందిస్తున్నారని తెలిపారు. కార్పోరేట్ వైద్యానికి దీటుగా మీనాక్షి ఆసుపత్రి వైద్యులు వైద్యాన్ని అందిస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారని అన్నారు. కార్పోరేట్ వైద్యానికి దీటుగా వీరి సేవలను అందించి ఎందరో ప్రాణాలను కాపాడి వారి కుటుంబాలలో ఆనందాన్ని నింపినారని వారి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సదానందం, ఆసుపత్రి పర్యవేక్షకులు ఎడ్లకిషోర్, వినోద్, మహేందర్, రమేష్, పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో వైద్యులకు సన్మానం

**చొప్పదండి ప్రభాతవార్త:**




ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ధర్మరాజ్ పవర్ హాస్పిటల్‌లో వైద్యులు డా. విక్రమ్ పవర్, డా. గౌతమ్ పవర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్అద్యక్షులు మహేశుని మల్లేశం, కార్యదర్శి రాజేష్‌పవర్, ప్రోగ్రామ్ చైర్మెన్స్ సిరిపురం రాజు, కొల్లూరి జితేందర్, తాటికొండ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లు కొల్లూరి ఆనందం, వల్లాల క్రిష్ణహరి, సభ్యులు పెద్ది లక్ష్మికాంతం, నలుమాచు సుధాకర్, వల్లాల జగన్, తాటిపెల్లి అంజయ్య, తాటిపెల్లి శివకుమార్, దూస రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవం..

– ప్రత్యేక పూజలు చేసిన చైర్మన్ జువ్వాడి సాగర్ రావు



**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** మండల పరిధిలోని ఎల్ యం డి కాలనీలో గల జ్యోతీష్మతీ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో గల సాయిబాబా ఆలయ తొమ్మిదవ వార్షికోత్స వం ను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఆలకుయ పురోహితులు వేద శ్లోకాల మంత్రోచ్చరణ ల మద్య సాయిబాబా కు అభిషేకం సహ ప్రత్యేక పూజలు చేశారు. జ్యోతీష్మతీ కళాశాలల చైర్మన్ జువ్వాడి సాగర్ పాల్గోని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రాంగణాన్ని వివిద రకాల పూలతో ,మామిడి,ఆరటీ ఆకుల తో సుందరంగా అలంకరించారు.ఆలయ ప్రాంంగణం రంగుల మయం చేశారు. మధ్యాహ్న హారతికీ కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు,చైర్ పర్సన్ జువ్వాడి విజయ,సెక్రటరీ కరస్పాండెంట్ సుమిత్ సాయి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎస్ రావు,డీన్ ఆకాడామిక్ డాక్టర్‌పి.వైశాలి,అద్యాపకులు,విద్యార్ధిని విద్యార్ధులు అదిక సంక్యలో పాల్గోన్నారు.అనంతరం భక్తులకు తీర్ధ ప్రాసాదాలు ,స్వీట్లు పంపిణీ,అన్నదానం చేశారు.

## ఉపాధీ హామీ ప్రజా వేదిక ముగింపు

**పాలకుర్తి, ప్రభాత వార్త:** జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ సోషల్ ఆడిటింగ్ ప్రజా వేదిక సమావేశం సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగింది. జిల్లా డిఆర్‌డిఏ అధికారి రవీందర్ ముఖ్య అతిధిగా ఈ ప్రజా వేదిక కార్యక్రమానికి హాజరయ్యారు. గత వారం రోజుల నుండి ప్రత్యేకంగా వచ్చిన అధికారులు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పనులపై గ్రామ పంచాయతీల్లో సోషల్ ఆడిటింగ్ నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా పదివేల రూపాయల తేడాను అధికారులు గుర్తించారు. సదరు సొమ్మును రికవరీ చేయాల్సిందిగా ఆయా గ్రామ పంచాయతీల సీనియర్ మేట్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపి డివో శశికళ తో పాటు ఇతర అధికారులు కొమురయ్య, శరత్, గణేష్, షబ్బీర్ భాష, ఉపాధీ హామీ మండలాధికారి రాజ కొమురయ్య పాల్గొన్నారు.

## బంగారు అభరణాల చోరి

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని ఒక ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బంగారు అభరణాలను చోరి చేసారని ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు. వారు అందించిన వివరాల ప్రకారం చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం చంద్రకళ గత నెల 26న వారిబందువులతో కలిసి తిరుపతికి దైవదర్శనానికి వెళ్లారు. చంద్రకళ బందువులు మంచర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండలం అకెనపల్లిలో ఉంటున్న వాళ్ల అక్క కూతురు చెన్నాడి వరలక్ష్మిని వారి ఇంటికి వెళ్లమని చెప్పగా వారు గత నెల 30నమద్యాహ్నం రెండు గంటలకు ఇంటికి వచ్చేసరికి ఇంటి డోర్లు తెర్చుకుని ఉన్నాయి. ఈ సమచారాన్ని చంద్రకళకు అందించగా ఈనెల 1 న ఉదయం 2 గంటల ప్రాంతంలో వచ్చి చూడగా తలుపులు బీరువాలు తెరిచి ఉన్నాయి. ఒక బంగారు పుస్తెలు తాడు మూడు తులాలు, బంగారు వసంత హారం మూడు తులాలు, బంగారు చంద్రహారం నాలుగు తులాలు, నాలుగు బంగారు గాజులు నాలుగుతులాలు మొత్తం 14 తులాల బంగారు అభరణాలు ఒక లక్ష రూపాయల నగదు ఇరువై వేల విలువ చేసే హైప్యాడ్, ఒక సామ్‌సంగ్ పాడ్ మొత్తం 4 లక్షల 43వేల రూపాయలు విలువగలవి కన్పించలేవని ఫిర్యాదులో తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి-ఆర్జీ-3 జీఎం



**రామగిరి, ప్రభాతవార్త :** సింగరేణి సంస్థ రామగుండం-3ఏరియా ఓపెన్ కాస్ట్1 మైన్ యొక్క రెమెడియేషన్ ప్లాన్ క్రింద జూలపల్లి, ముల్కలపల్లి, పన్నూరు, నాగేపల్లి, రత్నాపూర్ గ్రామాలకు చెందిన యువతీ యువకుల కోసం కంప్యూటర్ డీటీపీ, మరియు పిజిడిసిఎ కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రామగుండం-3ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర్‌రావు ఒకప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులలో శిక్షణ పొందుటకు పదవ తరగతి పాసై ఉండాలని అన్నారు. కావున ఈ కోర్సులలో శిక్షణ పొందాలనుకున్న అర్హతగల నిరుద్యోగ యువతీ యువకులు ఈనెల 15వ తేదీలోగా నర్ణీత నమూనాలో దరఖాస్తు ఫారాన్ని వారి ఆధార్‌కార్డు, పదవ తరగతి పాస్ సర్టిఫికెట్ కాపీలను జతచేసి రామగుండం-3 ఏరియా జీఎం కార్యాలయం పర్సనల్ విభాగం నందు అందజేయాలన్నారు. మిగితా వివరాల కోసం 9949156171, 9989888001 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఈశిక్షణను సెంటినరీ కాలనీలోని సేవా భవనం నందు ఇవ్వబడునని ఈసదావకాశాన్ని సంబందిత గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## అభివృద్ది పనుల పరిశీలన

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని 1వ వార్డు పరిదిలో నిర్వహిస్తున్న పలు అభివృద్ది పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి 1వ వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్ లు పరిశీలించారు. నీటివసతి, తాగునీటి వసతి కల్పించేందుకు నిర్వహిస్తున్న పైపులైను పనులను వారు పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేస్తామని వారు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎక్కడైనా పోరాడుతా

## -- కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

కమలాపూర్, ప్రభాత వార్త: హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంత దూరం అయిన వెళ్లి పోరాడుతానని హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తెలిపారు. కమలాపూర్ మండలం మండల తహశీల్దార్ కార్యాలయం నందు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఇవాళ పెద్ద పోరాటంతోనే హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులను ఇబ్బడి పెడితే.... మొన్న కోర్టులో కలిస్తే 26న 80 చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. నా మీద కోపం ఉంటే నియోజకవర్గ ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. ఈ చెక్కులు కేసీఆర్ పెట్టిన లక్ష పదహారు రూపాయలు ఇచ్చాను... కానీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన తులం బంగారం ఇవ్వలేదని అని ఎద్దేవా చేశారు. మరోసారి చెక్కుల పంపిణీ సమయంలోనైనా తులం బంగారం ఇవ్వాలని కోరుకుంటున్న అని అన్నారు. తులం బంగారం ఖచ్చితంగా లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రం అంతా ఒకటిలా ఉంటది... మా హుజురాబాద్ నియోజకవర్గం ఒకటిగా ఉండాలన్నారు. దాదాపు 400 చెక్కులు లాప్స్ అయ్యాయని అన్నారు. ఒక లబ్ధిదారునికి ఇబ్బంది లేకుండా మా ప్రభుత్వ హయంలో ఇంటిఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేశారన్నారు. కానీ నేను అదే విధంగా ఈరోజు కూడా పంచుతాను అంటే వద్దు అని అడ్డుపడ్డారని, నేను ఆ రోజు ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఉండి అప్పటి ఈటల రాజేందర్ ను రమ్మని పిలిచామం కానీ ఆయన రాలేదని ఆరోపించారు. అనవసర రాజకీయం చేశారు... చేస్తున్నారని అని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంతో మా అభివృద్ధి కోసం మాకు వచ్చే నిధులు ఇచ్చే వరకు ఎంతకైనా పోరాడుతామని, దానికి సిద్ధం అని అన్నారు. కేసీఆర్ వీఆర్ఏలకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారు.. కానీ పెండింగ్ లో ఉన్న వీఆర్ఏ లకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల ఎంపిపి తడక రాణి శ్రీకాంత్, జడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్, సీనియర్ నాయకులు తక్కలపల్లి సత్యనారాయణ రావు, మాజీ జడ్పిటిసి నవీన్, ఇంద్రసేనా రెడ్డి, కేడీసిసి డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, కమలాపూర్ మండల మాజీ సర్పంచ్, కమలాపూర్ మండల ఎంపిటిసిలు, కమలాపూర్ మండల మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మిడ్ మానేరు నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

## -- పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలి

## -- మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్

బోయినిపల్లి, ప్రభాత వార్త: బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో మిడ్ మానేరులో భూములు కోల్పోయిన రైతాంగాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలవడం జరిగింది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మిడ్ మానేరు భూ నిర్వాసితులకు కారిడార్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని వాగ్దానం ఇచ్చి అధికారంలోకి వచ్చి నేటికి దాదాపు 8 నెలలు కావస్తున్నా కూడా ఈ ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మురం, నిర్ణయాలు కనబడడం లేదు. మరి ఇక్కడ ఉన్న ప్రాంత మిడ్ మానేరు నిర్వాసితులకు, చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు, భూమి కోల్పోయిన రైతులు, రైతు కూలీలకు పని లేక ఆర్థికంగా కుటుంబాన్ని పోషించుకోలేక వలసలు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం మిడ్ మానేరు నిర్వాసితులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి పదవులు, ఆస్తులు సంపాదించుకున్నారే తప్ప ఇక్కడున్న నిర్వాసితుల మీద ఏమాత్రం కనికరం చూపకుండా నిర్లక్ష్యం చేసింది. కనీసం ఈ ప్రభుత్వంలోనైనా మాకు న్యాయం జరుగుతుందని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారు. కాబట్టి ఆ రైతుల పట్ల రైతుల కూలీల పట్ల సానుకూలంగా స్పందించి మీరు ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నాయో సాధ్యమైనంత త్వరలో ఈ ప్రాంత వాసులకు ఉపయోగపడే విధంగా పెద్ద ఎత్తున పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని ఇక్కడున్న గ్రామాల వారీగా భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని మండల సిపిఎం పార్టీ పక్షాన ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, భూ నిర్వాసితులు సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, ఆవుల రాములు, ఎర్ర నాగరాజు, కదుదుల రవి, కొనకంటి రవీందర్, అనుముల అంజయ్య, కొనకాటి నాగరాజు, ఎర్ర నరేష్ పాల్గొన్నారు.



# రైతు భరోసా పథకంపై అవగాహన సదస్సు

చందుర్తి, ప్రభాతవార్త: రైతు భరోసా పథకంపై చందుర్తి మండలంలో చందుర్తి, సనుగుల రైతు వేదికలో రైతులతో సోమవారం ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. చందుర్తి సింగల్ విండో ఛైర్మన్ తిప్పని శ్రీనివాస్, సనుగుల సింగల్ విండో ఛైర్మన్ జలగం కిషన్ రావు అధ్యక్షతన సమావేశాలు ఏర్పాటు చేశారు. అర్హులైన, సాగు చేస్తున్న 10 ఎకరాల లోపు రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని చందుర్తి మండల రైతులు తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయగా, అన్ని మండలాల్లో వ్యవసాయ అధికారులు, రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సాగు చేయని భూములకు రైతు బంధు ఇవ్వవద్దని, పది ఎకరాలు దాటిన వారికి కూడా రైతు బంధు ఇవ్వకుండా షరతులు విధించాలని అన్నారు. రియల్ ఎస్టేట్ భూములకు ఇవ్వవద్దన్నారు. చిన్న చిన్న ప్రభుత్వ ఉద్యోగులకు రైతు బంధు ఇవ్వాలని అన అనరు. ఇన్‌కంట్యాక్స్ తో సంబంధం లేకుండా రైతు బంధు ఇవ్వాలని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్, మండల వ్యవసాయాధికారి దుర్గరాజు, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు పులి సత్యం, సిరిపోలు గంగారెడ్డి, శ్రీ వర్ధన్ రైతులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ ప్రాంగణంలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ రాజన్న ఆలయ ప్రాంగణంలో గుర్తు తెలియన ఇవ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతికి గల కారణాలు, అతని వివరాలపై విచారణ చేస్తున్నారు. మృతుడికి 45 సంవత్సరాల వయస్సు ఉంటుందని తెలిపారు. మృతికి గల కారణాలు తెలియలేదని విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని పట్టణ సిఐ చెప్పారు.

# వేములవాడ వార్త

## రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని



కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 20వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రాజన్న ఆలయ ఇన్‌ఛార్జి ఈవోగా వినోద్ రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ఇన్‌ఛార్జి కార్యనిర్వహణాధికారిగా వినోద్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం రోజున వేములవాడకు చేరుకున్న ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోకట ఆశీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఈవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## బోన్ టెస్ట్ చేసి రిటైర్‌మెంట్ నిర్ధారించండి

పాలకుర్తి, ప్రభాత వార్త: బోన్ టెస్ట్ చేసి తమ పదవీ విరమణ వయస్సును నిర్ధారించాలని పలువురు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు డిమాండ్ చేశారు. సోమవారం పలువురు టీచర్లు, ఆయాలు బోన్ టెస్ట్ కోసం బసంత్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చారు. ఇటీవల ప్రభుత్వం 65 సంవత్సరాలు నిండిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను పదవీ విరమణ కు ఆదేశాలిచ్చింది. ఈ ఆదేశాల్లో భాగంగానే రెండు సెంటర్లకు చెందిన సూపర్‌వైజర్లు 65 సంవత్సరాలు నిండిన టీచర్లను, ఆయాలను వైద్య పరీక్షల కొరకు ఆసుపత్రికి పిలిపించారు. అయితే ఆసుపత్రికి చెందిన డాక్టర్ బోన్ పరీక్షలు నిర్వహించకుండా కేవలం మౌఖికంగా రిటైర్‌మెంట్ ధ్రువీకరణ పత్రం ఇస్తానని చెప్పడంతో వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోవైపు తమకు రావాల్సిన బకాయిలు ఇచ్చి తమను దిగిపోమంటే తాము సిద్ధమని ఈ సందర్భంగా పలువురు ఆయాలు, టీచర్లు పేర్కొన్నారు. కాగా ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తాము బోన్ టెస్ట్ కొరకు పిలిపించడం జరిగిందని పేర్కొన్నారు. తమకు ఎవరి పట్ల ఎలాంటి రాగద్వేషాలు లేవని అన్నారు.



## హరే రామ హరే కృష్ణ ఆశ్రమంలో వైభవంగా భగవద్గీత పారాయణం

మంథని - ప్రభాతవార్త

ఇంటింటికి భగవద్గీత కార్యక్రమంలో భాగంగా సోమవారం 337రోజున పట్టణంలోని శ్రీహరే రామానందస్వామి జయంతిని ఉత్సవాలను పురస్కరించుకుని హరే రామ హరే కృష్ణ ఆశ్రమంలో వైభవంగా భగవద్గీత



పారాయణం నిర్వహించారు. ఇంటింటికి భగవద్గీత కార్యక్రమంలో భాగంగా సంవత్సరం పొడవునా 365రోజుల పాటు నిత్యం భగవద్గీత పారాయణం కార్యక్రమాన్ని సనాతన ధర్మ భగవద్గీత ప్రచారకులు మేడగోని రాజమౌళిగౌడ్, విశ్వహిందూ పరిషత్తు అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌గుప్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అదేవిధంగా హరే రామానందస్వామి జయంతిని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రపురి భగవద్గీత మహిళా కమిటి గౌరవ అద్యక్షురాలు కొమురవెల్లి సునీత విజయకుమార్ ఆధ్యాత్మిక సేవాకేంద్రంలో భక్తులకు ప్రవచనాలు వివరించి ధ్యానం గురించి అవగాహన చేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో హరే రామ హరే కృష్ణ నిర్వాహకురాలు పార్వతితో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## సహాయ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో డాక్టర్స్ డే

మంథని - ప్రభాతవార్త

డాక్టర్ ్స డేను పురస్కరించుకుని సహాయ చారిటబుల్ ట్రస్టు లయన్స్



క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణలోని పలవురి డాక్టర్లను సన్మానించారు. స్థానిక ఆశ్విని ఆసుపత్రిలోని డాక్టర్ సాయికుమార్, శ్రీరామ ఆసుపత్రి డాక్టర్ కొట్టె కుమార్‌లను సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు గౌరవ అధ్యక్షుడు తూము రవిందర్, ట్రస్టు అధ్యక్షుడు మేడగోని వెంకటేశ్‌గౌడ్, కార్యదర్శి బుద్దార్థి సతీష్ కుమార్, డైరక్టర్ ఐతు డేవిడ్, సభ్యులు మోత్కూరి శ్రీనివాస్, శశి తదితరులు ఎతాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

సిరిసిల్ల బ్యూరో, జూలై 01, ప్రభాతవార్త ః

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అద్యక్షునిగా బానుచందర్, కార్యదర్శిగా దోర్నాల శ్యాంసుందర్ రెడ్డి, కోశాధికారిగా డాక్టర్ పబ్బు యాదగిరి గౌడ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఇన్నలేషన్ ఆఫీసర్‌గా పిడిజి అనంతుల శివప్రసాద్, గెస్ట్ ఆఫ్ హనర్‌గా పిడిజి నాగుల సంతోష్ గౌడ్‌లు వ్యవహరించగా రీజయన్ చైర్మన్ మడుపు నవీన్ రెడ్డి, ప్రోగ్రాం చైర్‌పర్సన్‌గా గుగ్గిళ్ల జగన్ గౌడ్, క్లబ్ సభ్యులు రాజూరి వంశీ, కట్టెకోల శివ, కముటాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## అవినీతికి పాల్పడ్డ హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్

**- ఉత్తర్వులు జారీ చేసిన మల్టీజోన్ I ఇన్‌ఛార్జి ఐజి**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావును సస్పెండ్ చేస్తూ మల్టీజోన్ 1 ఇన్‌ఛార్జి ఐజి సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. హెడ్‌కానిస్టేబుల్ సాంబశివరావుపై వచ్చిన అవినీతి ఆరోపణలపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దర్యాప్తు చేసి నివేదికను ఇన్‌ఛార్జి ఐజికి పంపారు. నివేదిక ఆధారంగా హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావుపై వచ్చిన అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో సోమవారం మల్టీజోన్ 1 ఇన్‌ఛార్జి ఐజి సుధీర్ బాబు హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## సింగరేణి ఆర్జీ 2లో 155శాతం బొగ్గు ఉత్పత్తి

**- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2లో జూన్ నెలలో 4,85,000 టన్నులకు గాను 7,53,661 టన్నులతో 155శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ తెలిపారు. సోమవారం జూన్ మాసపు బొగ్గు ఉత్పత్తి వివరాలను విలేకరుల సమావేశంలో జిఎం వెల్లడించారు. మొదటి త్రైమాసికంలో 17,52,400 టన్నులకు గానను 24,17,028 టన్నులతో 138శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. అత్యధిక శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడంలో సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షాల వల్ల ఉత్పత్తికి విఘాతం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వల్ల ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు




తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామ చంద్ర, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డివైపిఎం వేణుగోపాల్ ఉన్నారు.

## బొగ్గు గనుల వేలం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి బొగ్గు గనుల వేలం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ టిబిజికెఎస్ కేంద్ర నాయకుల పిలుపు మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ రాంమ్మూర్తి, ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చెరుకు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్జీ 2 ఏరియాలోని అన్ని గనులు, ఓపెన్ కాస్ట్‌లు, డిపార్ట్‌మెంట్‌లలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ హెచ్‌ఓడిలకు వినతి పత్రాలను సమర్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుతో రానున్న రోజుల్లో సింగరేణి మనుగడ ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో గనుల వేలాన్ని అడ్డుకొని తీరుతామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణపై వెనక్కి తగ్గకపోతే రానున్న రోజుల్లో కార్మిక వర్గంతో కలిసి మరిన్ని ఆందోళనలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐ.సత్యం, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతి, అనిల్ రెడ్డి, వెంకటేష్, సురేందర్, శ్రీనివాస్, లింగారెడ్డి, రమేష్, రవితేజ, రామ్‌చరణ్, రాములు, రామ శర్మ, శశాంక్, శ్రీకాంత్, నరేష్, రాకేష్, కనకయ్య తదితరులున్నారు. అదేవిధంగా 1వ ఇంక్లయిన్ సివిల్ డిపార్ట్‌మెంట్‌లో టిబిజికెఎస్ 1వ ఇంక్లయిన్ పిట్ సెక్రటరీ బొగ్గుల సాయి కృష్ణ ఆధ్వర్యంలో సివిల్ డిపార్ట్‌మెంట్ పిట్ సెక్రటరీ పులిపాక శంకర్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.






## ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి వ్యక్తి దుర్మరణం

ముత్తారం, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కునారం రైల్వే గేట్ సమీపంలో సోమవారం మధ్యాహ్నం తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ముత్తారం మండల కేంద్రానికి చెందిన ఆకుల మొగిలి (45) రైలు కింద పడి మృతి చెందాడు. మృతుని భార్య, ఇద్దరు కుమారులున్నారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహం వద్ద చేసిన రోధనలు మిన్నంటాయి. మృతుడు ప్రమాదవశాత్తు చనిపోయాడా... లేదా ఆత్మహత్యనా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆద్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు

సిరిసిల్ల బ్యూరో, జూలై 01, ప్రభాతవార్త ః

శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆద్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి ప్రముఖ డాక్టర్లను ఘనంగా సత్కరించారు. డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్లు కోడం విక్రం, సురేంద్రబాబు, జైల్‌సింగ్, సురాసుర రాదాకృష్ణ, దేవయానిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి డాక్టర్లందరిని సన్మానించారు. డాక్టర్లందరి పిల్లలు కూడ తమ స్కూల్‌లో చదువుతున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సిరిసిల్ల బ్యూరో, జూలై 01, ప్రభాతవార్త ః

ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా జరిగింది. సోమవారం వివేక వర్ధిని జూనియర్ కళాశాల 2002-2004



సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లహరి గ్రాండ్ పంక్షన్ హాల్‌లో నిర్వహించారు. పూర్వ ఉపాద్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సరదాగా మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాద్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రంగరావు, వెంకటేశం విద్యార్థులు సామల శ్రీనివాస్, శ్రీదర్, రాజు, పవన్, కార్తీక్, దయాకర్, సికిందర్, శేఖర్, సురేష్, జ్యోతి, ప్రవీణ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట

జూలపల్లి, ప్రభాతవార్త :

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం రోజున పెద్దమ్మతల్లి పట్నాల, బోనాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థులందరూ అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం రోజున పెద్దమ్మతల్లి పట్నాల, బోనాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థులందరూ అష్ట ఐశ్వర్యాలతో,ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజాప్రతినిధులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండల ప్రజా పరిషత్ ఆధునీకరణ పనుల ప్రారంభోత్సవానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావులు హాజరవుతారని అనంతరం ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావుతో పాటు ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వై,భాస్కరరావు తెలిపారు. మండల అధికారులు హాజరు కావాలని సూచించారు.

## లయన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్యకు సన్మానం

రామగిరి, ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ డైరెక్టర్, ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్యయాదవ్‌ని లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మాజీ జడ్పీటీసీ రమణారెడ్డి మాట్లాడుతూ మందులు వ్యాధులను నయం చేస్తాయి కానీ వైద్యులు మాత్రమే రోగులను నయం చేయగలరు అన్నమాట డాక్టర్లకు సరిగ్గా సూటవుతుందన్నారు. డాక్టర్ శరణ్య ప్రకృతి వైద్యం ద్వారా మందులు, ఆపరేషన్‌లు అవసరం లేకుండా దీర్ఘకాలిక వ్యాధులను ప్రకృతి వైద్యం ద్వారా నయం చేయడం జరుగుతుందన్నారు. వైద్యరంగంతో పాటు సేవా రంగంలో కూడా అనేక కార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ శరణ్యని అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని లయన్స్ క్లబ్ సభ్యుల తరఫున కోరారు. కష్టకాలంలో పనిచేసే డాక్టర్లు అందిస్తున్న సేవలను స్మరించుకోవడం కచ్చితంగా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ కేశవరెడ్డి, కల్వచర్ల మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు కళాధర్‌రెడ్డి, సురేష్, దొడ్ల శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి, సత్యరెడ్డి, రాధయ్య పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో డాక్టర్స్‌డే దినోత్సవం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని కృష్ణనగర్‌లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో డాక్టర్స్ డే దినోత్సవాన్ని చాలా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్లు అర్జున్, నాగరాణి, ముదస్సిర్, నిలోసర్, శ్రీకాంత్, పాఠశాల ప్రదానోపాధ్యాయులు సచిన్,ప్రైమరీ ఇంచార్జీ శ్రీనిజ, ఉపాధ్యాయ బృందం పిల్లలు పాల్గొన్నారు.వైద్యమంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బతికించే ఓ మహా శక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.దేవుడు తర్వాత దేవుడు డాక్టర్ అని అంటారు.

## జూన్ నెల బొగ్గు ఉత్పత్తి,రావాణ వివరాలను వెల్లడించిన జీఎంలు

**రామగిరి, ప్రభాతవార్త :** జూన్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణ వివరాలను ఆర్‌జి-3 జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర్‌రావు, ఎపిఎజీఎం కే.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనద్వారా తెలియజేశారు. ఆర్‌జి-3 జీఎం ఎన్.సుధాకర్‌రావు మాట్లాడుతూ జూన్ నెలలో ఆర్‌జి-3ఏరియాకు నిర్ధేశించిన 5.28లక్షల టన్నుల లక్ష్యానికి గాను 5.09లక్షల టన్నులు అనగా 96శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్ధేశించిన 38.70లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గారె 37,32లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 96శాతం ఓబి(మట్టి)వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 7.14లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఎపీఎ జీఎం కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడ్రియాల ప్రాజెక్టు ఏరయాకు జూన్ నెలకు నిర్ధేశించిన 0.18లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.65లక్షల టన్నుల బొగ్గు రవాణ చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరు బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు.



## సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా నియమితులైన సంఘం కార్యవర్గ సభ్యులు అన్నారు.గొల్లపల్లి మండల అగ్గిమల్ల గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్ష,కార్యదర్శిగా గూడూరి లక్ష్మికాంతం,ఎన్నం అశోక్,ఉపాద్యాక్షులు ఎనగందుల రాములు,కోశాధికారి ఎనగందుల రాజేశం,గౌరవ అధ్యక్షులు గూడూరి లవణ్‌కుమార్,అధికార ప్రతినిధి గూడ లక్ష్మినారాయణలు ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.నూతన కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఎడిఎంఎస్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల షోరూం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలో ఎడిఎంఎస్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల షోరూంను మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించడంలో ఎలక్ట్రిక్ వాహనాలు ఎంతగానో దోహద పడుతాయని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ వాహనాలను ప్రజలు తప్పకుండా ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఢిల్లీ, ముంబాయి లాంటి మహానగరంలో వాతావరణం పొల్యూషన్ బారినపడి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు.జగిత్యాలలో ఎలక్ట్రిక్ వాహనాల షోరూం ప్రారంభించినందుకు యాజమాన్యాన్ని అభినందించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సూపర్‌స్టాకిస్ట్ సుకేష్, ప్రేమ్‌రెడ్డి, సిఅండ్ ఎఫ్ వరంగల్,సందీప్ చక్రపాణి సిఎఫ్ వరంగల్,బేతి తిరుపతి, అడ్డగుంట నర్సయ్య,దాది యాదగిరి,ఎర్రం ధర్మారెడ్డి, మధు, గోపి, దుర్గ, దేవేంధర్, రమేష్, శ్రీనివాస్, రాజు, కోటిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, భాస్కరచారి, తదితరులు పాల్గొన్నారు.



## తుంగూర్ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల తుంగూర్ గ్రామంలో పద్మశాలి సంఘ నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మిట్టపెల్లి శ్రీనివాస్,ఉపాద్యాక్షులుగా ఆడేపు వెంకటేష్, క్యాషియర్‌గా ఆడేపు మల్లేష్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ సంఘ సభ్యులకు అందు బాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.తమ ఎన్నికకు సహకరించిన సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎస్‌సి కేంద్రాలకు మీసేవా కేంద్రాలు కేటాయించాలి

### కామన్ సర్వీస్ సెంటర్లకు మీసేవా సర్వీసులు ఇవ్వాలి



**ఎండపల్లి,ప్రభాతవార్త :**జగిత్యాల జిల్లా ఎండపల్లి,వెల్గటూర్ మండలాల్లోని కామన్ సర్వీస్ సెంటర్స్,సిఎసి కేంద్రాలకు మీసేవా రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్‌లు కూడా ఇవ్వాలని కోరుతూ సిఎస్‌సి విఎల్‌ఈల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలో మహిళా సంఘాలకు మీసేవాలు ఏర్పాటు చేసి రెండున్నర లక్షల ఋణం ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కామన్ సర్వీస్ సెంటర్‌లు కేంద్ర ప్రభుత్వ,రాష్ట్ర ప్రభుత్వ పతకాలను స్కీంలను ప్రజల వద్దకు తీసుకెళ్తున్నారు.

## విహెచ్‌పి జగిత్యాల నగర కార్యదర్శిగా పరంధాం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ విస్తృత స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యాతిథిగా రాష్ట్ర సహ కార్యదర్శి ఘనపురం రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగిత్యాలలో నగర బాధ్యతలను జగిత్యాల నగర కార్యదర్శిగా ఎదురుగట్ల పరంధాం,సహ కార్యదర్శిగా నీలగిరి వికాస్ రావు, సేవా ప్రముఖ్‌గా ఎలుగందుల రాజేంద్రప్రసాద్, మందిరా అర్చక పురోహిత విభాగం ప్రముఖ్‌గా రాచర్ల హరికృష్ణవర్మ,ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ అనుపురం శ్రీధర్‌గా నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్,విభాగ్ ప్రముఖ్ అల్లె మధు,జిల్లా కార్యదర్శి గజం రాజు,సహ కార్యదర్శి గాజోజు సంతోష్,కోశాధికారి మామిడాల రాములు,నగర అధ్యక్షులు జిట్టవేణి అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించాలి





జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజల సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు అదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 95 వివిధ విభాగల దరఖాస్తులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు అదేశించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా అధికారలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలి

**- ప్రజావాణి ఫిర్యాదులు 44 - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్లు రాంబాబు,రఘువరన్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని,అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 44 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, రఘువరన్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు మధుసూధన్, ఆనంద్‌కుమార్, ఎన్.శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు,వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ నూతన ఎఎస్పీగా శేషాద్రి రెడ్డి



**వేములవాడ, ప్రభాతవార్త:** వేమలవాడ నూతన ఎఎస్పీగా శేషాద్రి రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకు ముందు వేములవాడ డీఎస్పీగా పని చేసిన నాగేంద్ర చారిని బదిలీ చేశారు. డీఎస్పీ స్థాయి అధికారులు నియమించే స్థానంలో ఐపిఎస్ అధికారిని నియమించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శాంతి భద్రతల నేపథ్యంలో ఐపిఎస్ అధికారిని వేములవాడకు బదిలీ చేసినట్లు సమాచారం. దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఉన్న వేములవాడకు ఐపిఎస్ అధికారి రావడంతో నేరాలు తగ్గే అవకాశం ఉంది.

# ప్రజా కవి, డాక్టర్ సత్యం గౌడ్ కు జాతీయ స్థాయి పురస్కార ప్రధానం



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, అధ్యాత్మిక గురువు నాగుల సత్యం గౌడ్ కు జాతీయ స్థాయి జ్ఞాన బుద్ధ పూర్ణిమ పురస్కారం లభించింది. స్వర్గీయ పివి నరసింహ రావు జయంతి ఉత్సవాలు 2024 పురస్కరించుకోని వేములవాడ కు చెందిన తెలుగు వెలుగు సాహితి సంస్థ వేదిక విశ్వకర్మ వేద పురోహిత పాఠశాల శ్రీ విరాట్ విశ్వ జ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఫిలీం భవన్ లో ఆదివారం సత్యం గౌడ్ కు అవార్డులు బహుకరించారు. ఈ సందర్భంగా సాహిత్య రంగంలో సత్యం గౌడ్ చేస్తున్న సేవలను కొనియాడారు. మానవ విలువలను పెంచడంలో ఆయన కృషి ఎనలేనిదని అన్నారు. ఈ సందర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ... సాహిత్య రంగానికి సమాజంలో విలువల పెరుగుదలకు తాను చేస్తున్న కృషికి అవార్డు రావడం సంతోషకరమని, ఈ అవార్డుతో నా బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్, గిన్నిస్ రికార్డ్ అవార్డు గ్రహీత, డాక్టర్ వంగల శాంతి కృష్ణచార్యులు, సినీ నటులు ఆర్ఎస్ నంద, బ్రహ్మశ్రీ ఆర్ఎస్ భాస్కరాచార్యులు శర్మ, ఆర్ఎస్ డాక్టర్ వనబోజు మోహన్ రావు, అక్కనపల్లి యాదగిరి గౌడ్, వెంపటి శ్రావణి, సిహెచ్ జయలక్ష్మి, వీలు రమేష్, మోహన్ రావు, నంద చంద్ర కుమార్, వెంకట రమణ, డాక్టర్ గాయత్రి సురేష్ రెడ్డి, సామాజిక కార్యకర్త డాక్టర్ ఎస్. అనిల్ కుమార్ శర్మ, సౌత్ ఇండియా చైర్మన్ కటకం రాజేంద్ర ప్రసాద్, పెండట సోము, రంగశెట్టి రమేష్, అడ్డంకి కృష్ణమాచారి, మానపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ పాడి శెట్టి విష్ణువర్ధన్, బ్రహ్మశ్రీ తుమ్మనపల్లి పూర్ణచంద్రచార్యులు, పాడిశెట్టి గోపినాదాచార్యులు, జిలకర వెంకన్న, కనుగుల మోహన్, తాళ్ళపల్లి స్వాతిక, వేములవాడ రాధిక, రచయిత కృష్ణమాచార్య, కళాకారుని రమాదేవి, కోమల కీర్తి, తెన్నటి మాస్టర్ గౌరీ శంకర్ పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రజలకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరగుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధితుల నుండి 21 ఫిర్యాదులను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజల నుండి ప్రతి దరఖాస్తుదారుడి సమస్యల పరిష్కారం క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి న్యాయం అందించాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు వివరణ బాదితులకు తెలియాజేయాలని అన్నారు. ఫ్లైండీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తుల నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. ప్రజలకు మరింత సమర్ధంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.

## రాష్ట్రంలో మరింత విస్తరించనున్న మైక్రోసాఫ్ట్ సంస్థలు

**- ఐటీ మంత్రి శ్రీదర్‌బాబుతో చర్చలు జరిపిన ప్రతినిధి బృందం**



**మంథని - ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాల్లో ప్రణాళిక బద్దంగా మైక్రో సాఫ్ట్ సంస్థను విస్తరించనున్నట్లు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుకు సంస్థ ప్రాంతీయ డైరక్టర్ ఇయాన్ కాలన్ స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో ఐటీ మంత్రి శ్రీదర్‌బాబు అధ్యక్షతన మై క్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మై క్రోసాఫ్ట్ సంస్థ ప్రాంతీయ ఎపిఎసి డైరక్టర్ (డేటా సెంటర్ ల్యాండ్ మరియు ఫ్రీ కన్‌స్ట్రక్షన్ డెవలప్‌మెంట్) ఇయాన్ కాలర్ నేతృత్వంలో ప్రతినిధి బృందం ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తమ సంస్థ విస్తరణలో భాగంగా ఎదుర్కొంటున్న సవాళ్లను మంత్రికి వివరించారు. రాష్ట్రంలో మై క్రోసాఫ్ట్ సంస్థ విస్తరణకు ప్రభుత్వం పరంగా పూర్తిస్థాయిలో సహాకారం ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. అదేవిధంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు విదేశీపెట్టుబడి దారులను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం మద్దతుగా నిలుస్తుందని అన్నారు. మంత్రి హామితో మై క్రోసాఫ్ట్ సంస్థ ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## డబుల్ బెడ్‌రూంలకు నిధులు మంజూరు చేయాలని ఉపముఖ్యమంత్రికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వినతి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వారి కార్యాలయంలో కలిసి జగిత్యాల పట్టణ నూకపల్లిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల విద్యుత్ శక్తి పనుల కోసం నిధులు మంజూరుకు వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో బీద బడుగు బలహీన, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బిసి,ఓసి వర్గాల పేద ప్రజల కొరకు గాను నూకపల్లి గ్రామ పరిదిలో 4520 ఇండ్లతో ఒక అర్బన్ హౌసింగ్ కాలనీ నిర్మాణం చేపట్టడం జరిగింది.ఇందులో ఇంత వరకు 3720 గృహములు పూర్తి చేయబడి లబ్దిదారులకు కేటాయించడం జరిగింది.ఇంకనూ 800 ఇండ్ల వరకు గృహాలు నిర్మాణం పూర్తి దశలో ఉన్నవి.ఇంత పెద్ద కాలనీలో ప్రజలకు లబ్దిదారులకు సౌకర్యం కల్పించుట ప్రస్తుతం అత్యధిక ప్రాదాన్యత గల అంశం అని నిదులు మంజూరు అవసరం అని,ప్రజలు నివాసం ఉండుటకు అవసరం విద్యుత్ శక్తి లైన్‌లు,విద్యుత్ పానెల్ బోర్డుల కోసం జగిత్యాల 2 బిఎచ్‌కె కాలనీ నూకపల్లిలో లబ్దిదారులకు పూర్తి విద్యుత్ సౌకర్యములు కల్పించుటకు గాను నిదులు మంజూరు చేయగలరని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

## జిల్లా పరిధిలో సిటి పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల (జూలై 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లావ్యాప్తంగా పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీస్ అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి దర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విదంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ అన్నారు.కాబట్టి ప్రజలు పోలీస్‌వారికి సహకరించాలని సూచించారు.